# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 15, జులై, 2023 16 పేజీలు


## అటవీ అధికారులను అడ్డుకున్న పోడురైతులు



16లో.. హక్కుపత్రాలు ఇవ్వకముందే ప్లాంటేషన్‌కు యత్నం


# బరువైన చదువు

## బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాల్యం పుస్తకాల బరువుతో భారంగా మారుతోంది. బ్యాగు నిండా పుస్తకాల మోతతో చిన్నారులు అల్లాడిపోతున్నారు. తమ సామర్థ్యానికి మించిన బరువును మోయలేక వారి నడుములు ఒంగి పోతున్నాయి. ఇక రెండు, మూడు అంతస్థులలోని తరగతి గదులలోకి వెళ్లాలంటే విద్యార్థులకు నరకమే. పుస్తక భారంతో విద్యార్థి శారీరక ఎదుగుదల ప్రమాదంలో పడుతున్నా ప్రభుత్వాలకు మాత్రం పట్టడం లేదు. పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువులో 10శాతానికి మించకూడదని చిల్డ్రన్స్ స్కూల్‌బ్యాగ్ యాక్ట్-2006 చెపుతున్నా రెట్టింపు (100శాతంపైగా) బరువుతో విద్యార్థుల నడ్డి విరిగిపోతుంది. నర్సరీ, ఎల్‌కెజి, యుకేజి విద్యార్థులు అసలు పుస్తకాలే మోయవద్దని చట్టం చెపుతున్నా పట్టించుకున్న నాధుడే లేదు.

2 లో..





## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి



భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులకు 3 గంటల కరెంట్ సరిపోద్దని అనటం సిగ్గుచేటని, కాంగ్రెస్ హయాంలో 2004 నుండి 2009 వరకు రైతులకు 7 గంటలు విడతల వారిగా కరెంట్ ఇచ్చేవారని అన్నారు.

16లో..

## వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం

నీటి ట్యాంక్ పగిలి ఒక్కసారిగా ప్లాట్ ఫామ్ పై పడిన నీరు

ఊడిపడ్డ పైకప్పు రేకులు

ప్రయాణికులకు గాయాలు



వరంగల్ క్రైం, ప్రభాతవార్త: వరంగల్ రైల్వేస్టేషన్‌లో వాటర్ ట్యాంక్ ఒక్కసారిగా కూలి రేకులపై పడడంతో పెను ప్రమాదం తప్పింది. గురువారం అర్ధరాత్రి రైల్వేస్టేషన్‌లోని వాటర్ ట్యాంక్ పురాతనమైనది కావడంతో పీటి ఒత్తిడికి పగిలి ఒకటో నెంబర్ ఫ్లాట్‌ఫాంపై రేకులమీద పడడంతో ఒక్కసారిగా రేకులు ఊడిపోయి ప్రయానికులపై పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి.

2లో..

## ములుగు నూతన కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి



16లో..

## ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి



9లో..

నిర్మాణ క్రమంలో నాన్యత పాటించాలి : పెద్దిసుధర్శన్ రెడ్డి

నర్సంపేట జూలై14 ప్రభాతవార్త:

నర్సంపేట డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న 250 పడకల అసుపత్రి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్దిసుధర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేటలో రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ మంజూరు చేసిన హస్పత్రిని సంభందిత అధికారులు స్థానిక నాయకులతో సంధర్శించి నాణ్యత పరిణామాలను అడిగి తెలుసుకున్నారు.

# బరువైన చదువు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి జిల్లాలో 1000పైగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 3లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో రెండు, మూడు అంతస్తుల భవనాలలో తరగతులు నిర్వహిస్తున్న స్కూళ్లే అత్యధికం. అసలే బ్యాగు బరువు, పైగా రెండు, మూడు అంతస్తులలో తరగతి. దీంతో విద్యార్థులు తంటాలు పడాల్సి వస్తోంది. పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో విద్యార్థుల ఉన్న పుస్తకాలు తూచారు. నగరంలోని ఓ కార్పోరేట్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి బ్యాగులో 15కిలోల బరువున్న 38 పుస్తకాలు, యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లోని ఒక బడిలో 1వ తరగతి విద్యార్థి వద్ద 7 కిలోల బరువున్న 26పుస్తకాలు, సూర్యపేటలోని ఒక కార్పోరేట్ స్కూల్‌లో10వ తరగతి విద్యార్థి వద్ద 25 కిలోల బరువున్న 35 పుస్తకాలు ఉన్నట్లు గుర్తించారు. ప్రాథమిక పాఠశాలల్లో పరిశీలిస్తే పుస్తకాల సంచి బరువు 1.5 కిలోల నుండి 8.5 కిలోలకు మించలేదని తేల్చారు. ప్రస్తుతం యుకెజిచదివే విద్యార్థి 14 కిలోలు ఉంటే, అతని స్కూల్ బ్యాగ్ బరువే 3.5కిలోలకుపైగా ఉంటుందని విద్యాశాఖ అంచనా వేసింది. 3వ తరగతి విద్యార్థి బరువు 22 కిలోలు ఉంటే అతని పుస్తకాలు బరువు 8 కిలోలకు పైగా ఉంటుంది. ఇక 35 కిలోల బరువు ఉండే 7వ తరగతి విద్యార్థి పుస్తకాల బరువు 10కిలోలకు పైగా ఉంటోంది.

**- చట్టం ఏం చెబుతుందంటే..**

నర్సరీ, ఎల్‌కెజి, యూకేజి విద్యార్థులు స్కూల్ బ్యాగ్ మోయకూడదు. ఇతర తరగతులవారు విద్యార్థి శరీర బరువు కంటే స్కూల్ బ్యాగ్ బరువు 10శాతానికి మించి ఉండకూడదు. స్కూల్ బ్యాగ్ బరువు, రోజువారీ తెచ్చుకోవలసిన పుస్తకాలపై శాస్త్రీయ అంచనాతో పాఠశాలలు తల్లిదండ్రులకు మార్గదర్శకాలివ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పుస్తకాలను స్కూల్‌లోనే దాచుకునేందుకు లాకర్ల ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలే విద్యార్థుల పుస్తకాలను స్కూల్‌లో పెట్టుకునేందుకు (రోజు అవసరం లేనివి ఇంటికి తీసుకెళ్లి మోసుకు రావడం తగ్గించేందుకు) ప్రతి విద్యార్థికి లాకర్లు, డెస్క్‌లు ఏర్పాటు చేయాలి. వీటిని ఏర్పాటు చేయకపోయినా, నిబంధనలు పాటించకపోయినా ఆయా స్కూళ్లపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. రూ.3లక్షల వరకు జరిమానాలు విధించవచ్చు. నిబంధనలు పాటించకపోతే గుర్తింపును రద్దు చేయవచ్చు.

**- బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ...**

విద్యార్థి బ్యాగు బరువు అధికంగా ఉంటే శరీర ఎదుగుదల దెబ్బతింటుంది. ఎముకలు, కండరాల పెరుగుదలపై ప్రభావం పడుతుంది. మెడ, భుజాలు, వెన్నుపూస పైభాగం, కిందిభాగం దెబ్బతిని వెన్నునొప్పి వస్తుంది. భుజాలు ముందుకు వంగిపోవడంతోపాటు కిందకు ఒంగిపోతాయి. వెన్నెముక ఒంగిపోయి శ్వాస సరిగా పీల్చుకోలేని పరిస్థితి వస్తుందని, ఆయాసం పెరుగుతుందని వైద్యులు చెపుతున్నారు.

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాదాన్ని గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే గాయాలపాలైన వారిని వరంగల్ ఎంజిఎం హస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. జీఆర్పి ఇన్స్‌పెక్టర్ నరేశ్ తెలిపిన వివారాల ప్రకారం భాధితుల్లో వరంగల్‌కు చెందిన కిషన్‌రావు, రామబ్రహ్మం, హరీష్‌లు వరంగల్ నుండి విజయవాడకు వెళ్తున్నారని అన్నాడు. అర్థరాత్రి కావడంతో ప్లాట్‌ఫాంపై జనసంచారం ఎక్కువ లేదని ప్రమాదం జరగలేదని అదే తెల్లవారు జామ అయితే పెను ప్రమాదం జరిగి ఉండేదని ముగ్గురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడడంతో రైల్వే అధికారులు ఊపిర పీల్చుకన్నారని అన్నారు. 30వేల లీటర్ల వాటర్‌ట్యాంక్ పగిలిపోవడానికి గల కారణాలు రైల్వే ఉన్నత అధికారులు విచారణ చేస్తున్నారని వివరించారు.

# ఓటరు జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, తొలగింపు ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్**

కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:

ఓటరు జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తైనట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లతో ఇంటింటి సర్వే నిర్వహణ, రెండు ఫోటోలు ఒకేలా ఉన్నవి తొలగింపు, ఒకే ఇంట్లో ఆరు ఓటర్లు కంటే ఎక్కువ ఉన్నవి, ఫారం 8 ద్వారా మార్పులు, చేరునపలు చేయుట, నమూనా ఓటింగ్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, గత సంవత్సరం జనవరి 5 నుంచి ఈ ఏడాది జనవరి 5 మధ్యలో తొలగించిన ఓటర్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 5.1.2022 నరుంచి 5.2.2023 మధ్య కాలంలో




తొలగించిన ఓటరు జాబితా విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లాలోని 3,69,685 గృహాల విచారణ ప్రక్రియ పూర్తి అయిందని, అట్టి విచారణలో 6571 మంది నూతన ఓటర్లుగా నమోదు కావడానికి అర్హులున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. గుర్తించి వ్యక్తులకు ఓటు హక్కు కల్పించేందుకు ఫారం 6 ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శివాజీ, రత్నకల్యాణి, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లు నాగరాజు, కృష్ణవేణి, విల్సన్, రామకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేషనకుమార్, నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**





ఖమ్మం, జూలై 14, ప్రభాతవార్త :

జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందిగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి, రాష్ట్ర స్థాయి అదికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 అవగాహన ఈవిఎంలు, వివి ప్యాట్‌ల ఉపయోగం కోసం డిజిటల్ బౌక్షీచ్పై జిల్లా ఎన్నికల అదికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2వ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి ధరఖాస్తు స్కూటిని పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఫోటో సెమిలర్ ఎంట్రీ డబుల్ ఎంట్రీతో తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నెపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్‌లైన్ ద్వారా ఫారం 7, ఫారం 8కింద వచ్చిన దరఖాస్తులను జూలై 27నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాట్లు, లైటింగ్, త్రాగునీరు అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ..... జిల్లాలో ఫారం 6,7,8 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరిస్తామన్నారు. బూత్ స్థాయి అదికారుల డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రక్రియ జూన్ మాసంలోనే పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. తొలగించిన ఓట్ల పరిశీలన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వివిప్యాట్, వోటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వారిగా ఎన్నికల నిర్వహణ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా రెవిన్యూ అదికారిణి, ఆర్ శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐవో సులోచన రాణి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యార్థికారిణి డీ.సులోచనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌ల గురించి గ్రూప్ వారీగా జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్యను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌ల సంఖ్య మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్, అధ్యాపకులను ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన అడ్మిషన్‌ల పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలోని విద్యార్థులకు అందాల్సిన విద్య, సదుపాయాలపై తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగ నియామకాలు

కొత్తగూడెం టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:

ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగ నియామకాలు కోసం ఈ నెల 16వ తేదీన క్యాప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్సు సెట్‌ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలని, తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని, ఎత్తు 5.4 అంగుళాలు ఉండాలని, 22 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు ఎల్ఎంవీ బ్యాడ్జ్ కలిగి ఉండాలన్నారు. కనీసం లైసెన్సు పై 3 సంవత్సరాల అనుభవం ఉండాలని, పనిచేసే ప్రదేశం ఉమ్మడిఖమ్మం జిల్లాలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, రామవరంలోని ఎంసీహెచ్‌లో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఆశావాహుల సరికొత్త వ్యూహం

**- బయటకు వస్తున్న వైనం**
**- నేటి నుంచి ఆ నలుగురి పాదయాత్ర**
**- మా జెండా ఎజెండా కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలి**
**- రామగుండం బిఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్‌గా పాలిటిక్స్**



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో ఆశావాహుల రాజకీయ పాదయాత్ర శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు. ఇంత కాలం అంతర్గతంగా సాగిన రాజకీయాలు ఇక నుంచి తెరపైకి వస్తున్నాయి. శనివారం ఉదయం పది గంటలకు మున్సిపల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తారు. అంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో పాదయాత్ర ప్రారంభిస్తారు. ఈ పాదయాత్రలో రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు పాల్గొంటారు. సింగరేణి కార్మిక నాయకులు, సింగరేణి సంస్థలో గుర్తింపు పొందిన టిబిజికెఎస్ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వరిస్తున్న మిర్యాల రాజిరెడ్డి, మరో ఉద్యమ నాయకుడు అసంఘటిత కార్మిక సంఘాల నాయకుడు, మున్సిపల్ కార్పొరేషన్‌లో సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మరో మహిళా అభ్యర్థి గ్రామీణ ప్రాంతాలలో ప్రజాప్రతినిధిగా ప్రజలలో ఉన్న పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి కాగా మరో అభ్యర్థి రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ తదితర నాయకులు రాజకీయ పరంగా వారి రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధం అవుతున్నారు. కార్మిక రంగంలో అనుభవం కలిగిన ఈ నాయకులు ఈ ప్రాంతంలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండిప్రజలను వారికి సేవ చేసేందుకు ఒక అవకాశం కల్పించాలని, పార్టీ అధిష్ఠానంను విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఈ నలుగురు నాయకులకు కూడా వివిధ రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న దరిమిలా పార్టీ టికెట్ ఆశించే అర్హతలు కలిగి ఉండటం వలన పార్టీ టికెట్ ఇవ్వాలనికోరుతున్నట్లు వారు భావిస్తున్నారు. ఇక ఈ పాదయాత్రలో ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధినేత కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించి నూతన రికార్డు నెలకొల్పాలని వారు ఆకాంక్షతో ఉన్నట్లు వారు తెలిపారు. తమ జెండా ఎజెండా అంతా కూడా సిఎం కెసిఆర్ అని, వారు గట్టిగా చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి తమ ఆకాంక్ష అని వారు వాధిస్తున్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఈ పాదయాత్రను అవకాశంగా తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ పాదయాత్ర పట్ల పలువురు రాజకీయ నాయకులు, పరిశీలకులుమరో రకంగా భావిస్తున్నారు.

# రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ పార్టీ



**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
రాష్ట్రంలో రైతులకు ఉచితంగా కరెంట్ సరఫరా చేయాలని ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమం కోసం ఆలోచించి రైతు కుటుంబం నుంచి మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి గత రెండు దశాబ్దాల క్రితం రైతులకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలనే పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఆయన ముఖ్యమంత్రి అయిన తొలి సంతకం కూడా రైతులు ఉచిత కరెంట్‌పైనే సంతకం చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతుల పట్ల, రైతుల సమస్యల పట్ల అవగాహన లేని కెసిఆర్ సలహాలు ఆ రోజు రాష్ట్రంలో తీవ్ర ప్రకంపనలు లేపాయని అన్నారు. రైతులు లేని ధర్నాను గోదావరిఖనిలో రైతు ధర్నాగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే అవగాహనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకే ఎజెండాతో పని చేస్తున్నాయని, వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్, బిజెపిని బొంద పెట్టడానికి ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడం వల్లనే కరెంట్ సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు నిర్వహించడమని ఆయన తెలిపారు.

**పరిపాలన చాతగానీ ఎమ్మెల్యే...**

రామగుండం ఎమ్మెల్యేకు పరిపాలన నిర్వహణలో పూర్తిగా విఫలం అయ్యాడని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఎద్దేవ చేశారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో గత 15 రోజులుగా ఒక్క అధికారి కూడా లేకపోవడం ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. రామగుండం కార్పొరేషన్ కమీషనర్‌తో సహా ఇంజనీర్లు, అకౌంటెంట్, ఇతర ప్రముఖ అధికారులు అందరూ సెలవుల పేరుతో కార్యాలయాలకు రాకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు పాలనపై అవగాహన లేకపోవడం వల్లనే మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన అస్తవ్యస్తంగా మారి స్తంభించి పోయిందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం.రవికుమార్, పెద్దెల్లి ప్రకాష్, చుక్కల శ్రీనివాస్, యుగేంధర్, మారెల్లి రాజిరెడ్డి, పెంద్యాల మహేష్, నజీమోద్దిన్ తదితరులున్నారు.

# ఆగస్టులో ఎఐటియుసి రాష్ట్ర మహాసభలు

**ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆగస్టు నెల 25, 26, 27 మూడు రోజుల పాటు రాష్ట్ర ఎఐటియుసి మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఈ సమావేశంలో చర్చించి, పలు అంశాలపై కీలక తీర్మాణాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభల్లో ఎఐటియుసి రాష్ట్ర నాయకులతోపాటు జాతీయ స్థాయి నాయకులు, మైన్స్ ఫెడరేషన్ సంబంధించిన నాయకులు పాల్గొంటారని, సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల కాలపరిమితి దాటి పోయి సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో పది సంవత్సరాలుగా టిబిజికెఎస్ లాంటి అధికార పార్టీ సంఘం గుర్తింపు యూనియన్‌గా ఉండటం వల్ల కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని ఆయన అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో కార్మికుల సమస్యలపై ఏ ఒక్క నాడు కూడా సమ్మె నోటీసు లాంటి కార్మికుల డిమాండ్ పత్రాన్ని యాజమాన్యంకు ఇవ్వడంలో టిబిజికెఎస్ విఫలం అయ్యిందని అన్నారు. సింగరేణి సంస్థ 500 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలో కార్మికుల పిల్లలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా గానీ ఒక మెడికల్ కళాశాలను నిర్వహిస్తే ఆ యాజమాన్యాన్ని 50శాతం మేనేజ్‌మెంట్ కోటా ఇచ్చిన విధంగానే కార్మికుల పిల్లలకు కూడా 50శాతం సీట్లు రిజర్వేషన్ కేటాయించాలని ఆయన అన్నారు. 500 కోట్లు ఇవ్వడంతోపాటు సింగరేణి స్థలాన్ని దారదాత్తం చేసి, సింగరేణి ఆసుపత్రిని అనుసంధానం చేసి అనేక రకాలుగా సహకరిస్తున్న సింగరేణి సంస్థ పిల్లలకు 50శాతం కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి నాయకులు రాజ్‌కుమార్, మడ్డిఎల్లయ్య, ఎల్.ప్రకాష్, వైవి.రావు, కంది రాజరత్నం, జూపాక రాంచందర్, రంగు శ్రీనివాస్, మహేష్ తదితరులున్నారు.

# సర్వేయర్లకు ఆటోకాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై శిక్షణ తరగతులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
సర్వేయర్లకు ఆటోకాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై సింగరేణి కంపెనీ స్థాయిలో ఎంపిక కాబడ్డ 24 మంది సర్వేయర్లకు స్థానిక సిమ్ టార్స్‌లో శుక్రవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, జిఎం సర్వే కార్పొరేట్ పిఎస్‌కె రవి హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 28 వరకు 15 రోజుల పాటు సర్వేయర్లకు ఈ శిక్షణ తరగతులటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని సంస్థకు ఉపయోగపడాలని వారు సూచించారు. కార్యక్రమంలో డిజిఎం సిమ్ టార్స్ ఎకెకె శర్మ, ఎస్ఇ నిమ్ ఎస్.డి.హుస్సేని, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, దినకర్ ఫ్యాకల్టీ, చందన టెక్నాలజీ తదితరులున్నారు.

# రిక్రియేషన్ సదుపాయాల ఏర్పాటు




యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
ఓసిపి 1 హెచ్‌డి ఎంటర్ప్రెసెస్ ఓబి కాంట్రాకుట కార్మికులకు సంక్షేమం, వినోదం కోసం రిక్రియేషన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో ఈ నెల 12న జరిగిన 18వ ఏరియా త్రైపాక్షిక రక్షణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూషణ్ ప్రసాద్ సింగ్ సలహా మేరకు ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు ఆదేశాలతో ఓసిపి 1లో ఓబి పనులు చేపట్టిన హెచ్‌డి ఎంటర్ప్రెసెస్ సంస్థ ఉద్యోగుల సంక్షేమం, మానసిక వినోదం కోసం కాంటీన్, మినరల్ వాటర్ ప్లాంట్‌తోపాటు వారికి వినోదం కోసం క్రీడలు అందించడానికి టివి, క్యారెమ్ బోర్డు, చెస్, వాలీబాల్, షెటిల్ లాంటి వినోద, క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. ఓసిపి 1 గని ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ పర్యవేక్షణలో, గని మేనేజర్ ఉదయ్ హరిజన్, సంక్షమ్రాధికారి సునీల్‌ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించి, కార్మికులు సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
బిఆర్ఎస్ పార్టీకి రామగుండం నియోజక వర్గంలో గట్టి షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, టిబిజికెఎస్ సంఘం జిఎం సెంట్రల్‌కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిజికెఎస్ యూనియన్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ, యూనియన్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. శంకర్ నాయక్‌తోపాటు ఆయన సారథ్యంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్, బిజెపిల నుంచి ప్రభాకర్ గౌడ్, కృష్ణ, రఫీక్, పోగుల వీరారెడ్డి, సలావుద్దీన్, 15వ డివిజన్ టౌన్ యూత్ కమిటీలతోపాటు మరికొందరు త్వరలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

# పండ్ల మొక్కల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.
పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామస్తులందరికీ పండ్లు, పూల మొక్కలను అందజేశారు. ఇంటింటికి తన సిబ్బందితో కలిసి ఆయన స్వయంగా వెళ్లి మొక్కలు అందజేశారు. ప్రతీ ఇంటిలో పండ్ల, పూల మొక్కలను పెంచుకోవాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితోపాటు సీనియర్ మేట్ కనకయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు

# పట్టించుకోలేని చేతకాని ప్రభుత్వం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులు గత తొమ్మిది రోజులుగా శాంతి యుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు మండల అధ్యక్షుడు తరుడి గంగన్న అధ్యక్షతన చేస్తున్న సమ్మెకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు రాష్ట్ర ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. జీఓ నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానంతో వారి కడుపు కొట్టాలని చూడడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రోడ్డ రాజశేఖర్ మాదిగ, తరుడి ప్రవీణ్, కార్మికుల మండల బాధ్యులు గంగన్న, బి. గంగన్న, బొజ్జ నరేష్, సుంకం రాజేశ్వర్, వినోద్, పోచ్చన్న, విలాస్, రాజు పాల్గొన్నారు.

## నేనే లేకుంటే అనే పాట సీడీ ఆవిష్కరణ

**-హాజరైన జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:** ఖానాపూర్ నియోజక వర్గం ఉట్నూర్ పట్టణంలో శ్రీనిజ శ్రీనిధి ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో నేనే లేకుంటే అనే వీడియో సీడీ రిలీజ్ ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకీ సీతారాం, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, వీఆర్ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల ఆడెళ్లు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, దావుల రమేశ్; బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాటం రమేశ్, యువజన నాయకుడు ప్రభాస్ నాయక్, రవికిరణ్ డ్యాన్స్ మాస్టర్, కామేరి రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు తోడుగా ఉంటా

**-బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు తోడుగా ఉంటానని బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో శుక్రవారం పేద విద్యార్థుల ఆర్టీసీ పాసుల కోసం దేవాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా రూ. 5వేలు వికలాంగుల కోసం, నిరుపేద విద్యార్థులకు సాయం చేయాలనే ఆలోచనలతో ఆర్టీసీ అధికారులకు తగిన సహాయం అందజేశారు. గ్రామ విద్యార్థులకు, వికలాంగులకు ఎప్పుడు నేను తోడుగానే ఉంటానని బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్వకలి మోహన్, నవీన్, అశోక్, సంతోష్, ఆర్టీసీ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల ధర్నా జయప్రదం చేద్దాం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 17న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. స్వామి, వి.అశోక్‌లు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని పలు గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలల్లోకూడా ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న నిర్వహించే జిల్లా స్థాయి ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్ రవికిరణ్ యాదవ్ సేవలు అభినందనీయం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో డాక్టర్ రవికిరణ్ యాదవ్ సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ రవికిరణ్ యాదవ్ జన్మదినం సందర్భంగా సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ట్రస్ట్ సభ్యులు కేక్ కట్ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా నోటు బుక్‌లు, పెన్నులు, పెన్సిలు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి నారాయణ ట్రస్ట్ సభ్యులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ.కార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మాకర్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, వెంకట్‌రమణ, సాయి వైకుంఠ ట్రస్టు సభ్యులు జంగా ఆశన్న యాదవ్, మట్ట శ్రీనివాస్‌యాదవ్; నర్రా నవీన్‌యాదవ్; కాడిగిరి రామన్నయాదవ్, మేకల రవికాంత్ యాదవ్, జక్కుల రవీందర్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి చదువులో మెరుగు పడాలి

**-కాంప్లెక్స్ హెచ్ఎం వై వినోద్‌రెడ్డి**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి చదువులో మెరుగు పడాలని కాంప్లెక్స్ హెచ్ఎం వై వినోద్‌రెడ్డి కోరారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో గల పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులను కూడికలు తీసివేతలు ఎక్కాలు చదువు పట్ల ఎలా ఉన్నారో తెలుసుకోవడానికి ఒక్కొక్కరిని చదవమని వారి గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా పిల్లలను పాఠశాలలో ఏమైన సమస్య ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులను ఆ విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె

**-ట్రాక్టర్ డ్రైవర్‌గా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు**

**ఉట్నూర్, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మెబాట పట్టారు.ద ఈంతో ఘన్పూర్ గ్రామ పంచాయతీలోని అనుబంధ గ్రామంలో అపరిశుభ్రత వాతావరణ నెలకొంది. దీంతో ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు ట్రాక్టర్‌తో చెత్తను తరలించారు. సర్పంచ్ పంద్ర లత గ్రామ వీధుల్లో తిరుగుతూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. శుక్రవారం సంభూగూడ, చింతగూడ, కల్లూరుగూడెం వీధుల్లో నెలకొన్న చెత్తను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు ఎంపీపీ, సర్పంచ్ సూచించారు.

## యువతులు చెడు దారిలో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి

**-ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్**

**ఉట్నూర్, ప్రభాతవార్త:** యువతులు చెడు దారిలో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఉట్నూర్ సీవిల్ జడ్జి దుర్గారాణి హాజరై మాట్లాడారు. బయట సమాజంలో ఎలా అప్రమత్తంగా ఉండాలని యువతులకు వివరించారు. ప్రేమ వివాహాలు ఇతర వ్యవహారాలు ఎవరు పెట్టుకోకూడదని, తల్లిదండ్రులు పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరూ జాగ్రత్తగా చదువుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# కేయూకు సమిష్టి కృషితోనే నాక్ ఎప్లస్ గ్రేడ్ సాధించాం

-కేయూ ఉపకులపతి ఆచార్య రమేష్



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త : కేయూ విశ్వవిద్యాలయం నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ (నాక్) ఏ ప్లస్ గుర్తింపు రావడానికి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగుల, విద్యార్థుల సమిష్టి కృషి ద్వారానే సాధించామని కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన జరిగిన సత్కార కార్యక్రమంలో ఆచార్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేయూ అన్నిరంగాలలో ముందుకు తీసుకుపోవడానికి సాయశక్తులా కృషి చేస్తున్నానని, ఐతే ఇది తన ఒక్కని వల్ల సాధ్యం కాదని కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు ఎవరికి వారు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు మాత్రమే విజయం సాధించగలుగుతామని అన్నారు. గత సెప్టెంబరు నుంచి జులై వరకు నిర్విరామంగా యూనివర్సిటీ అభివృద్ధికోసం పాటుపడ్డామని ఇందులో పార్ట్ టైం కాంట్రాక్టు చిన్నపెద్దా అనే తేడా లేకుండా అందరం సమానంగా బాధ్యత నిర్వహించాము కాబట్టి నాకు ఎప్లస్ గ్రేడ్ సాధించడానికి అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. న్యాక్ కోసం ఎస్ఎస్ఆర్ రిపోర్టు సమర్పించడంలో ముఖ్యంగా రాణిరుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ పోరాట పటిమ గురించి పవర్ ప్లాంట్ ప్రజంటేషన్ చేయడంలో చూపెట్టిన చొరవ న్యాక్ పీర్ కమిటీని ఒప్పించగలిగామని ఆయన అన్నారు. ప్రస్తుతం కేయూలో కేవలం 50మంది పర్మినెంట్ అధ్యాపకులు మాత్రమే ఉన్నారని అయినప్పటికీ మొక్కవోని ధైరనయంతో ప్రజంటేషన్ చేయడం, ఎక్కడా రాజీపడకుండా తీసుకున్న నిర్ణయాల కారణంగానే నేడు కేయూ ఎప్లస్ గ్రేడ్ సాధించిందని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయంలో రిక్రూట్మెంట్ జరిగితే ముందుగా ఇక్కడ పనిచేస్తున్న వారికి మొదటి అవకాశం ఇస్తామని ఇక్కడ లేకపోతే బయటనుంచి వారిని రిక్రూట్ చేస్తామని బీసీ అన్నారు. కేయూ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ముఖ్యంగా ల్యాండ్ కాపాడుకోవడం మొదటి కార్యక్రమం అదేవిధంగా 2013నుంచి పీఆర్సీ అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని, నాకు ఎప్లస్ గ్రేడ్ సాధించడంతో ఇప్పుడు స్వతంత్రంగా 40కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ముఖ్యంగా ఉపాధి కల్పన కోర్సులను ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నా పరిధిలో అయ్యే పనులను తప్పకుండా చేస్తానని, విద్యాలయంలో మూడుకోట్ల భయంతో రోడ్డు 64ఫీట్లతో వెడల్పు చేస్తామన్నారు. ఒక కమిట్మెంట్తో పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని ఆచార్య రమేష్ అన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఆర్ట్స్ కళాశాల సజీవంగా ఉండడానికి తీసుకోవాల్సిన చర్యలు అన్నీ తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్యహనుమంతు, సహాయక రిజిస్ట్రర్ డాక్టర్ నరసింహారావు, డా.కర్ణాకర్రావు, డా.చిర్రారాజు, డా.శ్రీధర్కుమార్ లోద్, డా.శ్రీదేవి, డా.ఫిరోజ్, డా.శేషు ప్రసంగించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, ఉపకులపతి ఆచార్య రమేష్ను ఘనంగా సత్కరించారు.

# కేయూలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ దగ్గర కేయూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం డా.మంద వీరస్వామి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు సామాజిక సమస్యలు పైన స్పందించడంలో ముందు వరుసలో ఉంటూ రాజకీయంగా ఎదుగుతున్న తరుణంలో ఉద్యమద్రోహి అయిన చల్లా ధర్మారెడ్డి కొంతమంది భజనపరులతో నాడు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన విష్ణును సస్పెన్షన్ చేయడం రాజకీయంగా నిన్ను భూస్థాపితం చేయడానికి బహుజనులను ఏకం చేయడమే అన్నారు. నియోజకవర్గంలో ఏ ఉద్యమకారుడికి అన్యాయం చేసినా ఏ రాజకీయ నాయకుడినైనా తన్ని తరుముతాం అన్నారు. గతంలో దళితుల మీద విషం కక్కిన నువ్వు నియోజకవర్గంలో నీబంధువులైన కొంతమంది మహిళలతో దురుసుగా మాట్లాడిన జర్నలిస్టుల మీద దాడులు చేసినా ఎవరిని సస్పెన్షన్ చేయని నువ్వు ఒక దళిత ఉద్యమకారుడు అయిన వ్యక్తి కానీ సస్పెన్స్ చేయడం రాజకీయంగా నీకు నువ్వు సమాధి చేసుకున్నట్లే అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, ఎంఎస్ఎఫ్ ఇన్చార్జి ఓడపల్లి మధు, అధ్యక్షులు బొచ్చు తిరుపతి, ఇన్చార్జి బొట్ల మనోహర్, మనోజ్కుమార్, కార్తిక్ పాల్గొన్నారు.




## హాస్టల్ డైరెక్టర్కు శుభాకాంక్షలు



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త : కేయూ క్యాంపస్లోని నూతన హాస్టల్ డైరెక్టర్ ఆచార్య వై.వెంకయ్యకు పార్ట్టైం అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియచేశారు. డాక్టర్ డి.బాలకృష్ణ, డాక్టర్ టి.భిక్షపతి, డాక్టర్ శివకుమార్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపుల కేసు నమోదు



గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో వరకట్నం వేధింపుల కేసు నమోదైనట్లు ఎస్ఐ సిహెచ్.కరుణాకర్రావు తెలిపారు. ఎస్ఐ సిహెచ్.కరుణాకర్రావు కదన ప్రకారం మండలంలోని పసర గ్రామానికి చెందిన ఎడ్ల స్వాతికి వెంకటరెడ్డితో గత 29 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో స్వాతి తల్లిదండ్రులు కట్నకానుకలుగా రెండు ఎకరాల పొలము, రూ.లక్ష నగదు, అర తులం బంగారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. స్వాతికి పిల్లలు కలగకపోవడంతో గత కొంతకాలంగా భర్త వెంకటరెడ్డితో పాటు అత్తమామలైన ఎడ్ల అంజిరెడ్డి సూరమ్మలు వేధింపులకు గురి చేస్తున్నారని స్వాతి ఫిర్యాదులు పేర్కొంది. పిల్లలు లేకపోవడం మరో వివాహం చేసుకోకుండా ఉండాలంటే అదనపు కట్నం కావాలని భర్త అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారన్న స్వాతి ఫిర్యాదు మేరకు సెక్షన్ 498 కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సెక్టోరియల్ అధికారి



కన్నాయిగూడెం ప్రభాతవార్త: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా సెక్టోరియల్ అధికారి జి.రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాల వంటగదిని, భోజనాన్ని, గార్డెన్ని తనిఖీ పర్యవేక్షించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, పాఠశాల విద్యార్థులకు మెరుగైన భోజనం విద్యను అందించాలని అన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- కార్మికసంఘాల జిల్లా సదస్సు తీర్మానం




ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త : కేంద్రంలోని నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పోరేట్లకు అమ్మేస్తున్నదని దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 9, 10తేదీల్లో జిల్లా కలెక్టరేట్ల ముందు మహాపడావ్ చేయాలని కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానించింది. శుక్రవారం కేయూలోని కామర్స్ సెమినార్ హాల్లో సీఐటీయు ఏఐటీయుసీ బీఆర్టీయు హెచ్ఎంఎస్, ఐఎన్టీయుసీ, ఐఫ్టీయు సంఘాల జిల్లా సదస్సు టి.ఉప్పలయ్య తోట భిక్షపతి, నాయిని రవి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా హాజరైన సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు మాట్లాడారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని జిల్లాప్రజానీకానికి కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈసదస్సులో సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కార్మికసంఘాల నాయకులు కేశోజు ప్రణయ్ జక్కు రాజుగౌడ్, ఇంజాల మల్లేశం, ఎస్.రజిత, మెట్టురవి, పుల్లఅశోక్, వేల్పుల సారంగ పాణి, రామచందర్, దేశిని రవిలతోపాటు పెద్దసంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కెసిఆర్ దిట్ట

**బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**




నర్సంపేట జూలై14 ప్రభాతవార్త: వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇచ్చిన వాగ్దానాలను మరిచి కొత్త వాగ్దానాలపై ప్రజలను ఆలో చింపజేయుటలో కెసిఆర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3వేల ఇల్లు ఇస్తామని ఎక్కడ స్థలం ఉన్న అక్కడే ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్న తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలు మర్చిపోయే విధంగా కొత్త వాగ్దానాలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని స్థానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీరు చూస్తుంటే కెసిఆర్ నోటిలో నుంచి పుట్టినట్లుగా ఎద్దేవ చేశారు. తన కృషివల్లే నర్సంపేటకు మెడికల్ కాలేజీ వచ్చిందని తనను ప్రతిపక్ష నాయకులు ఎవరు అభినందించడం లేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. నర్సంపేటను విద్య కేంద్రంగా వెలసిల్లేలా రెవిన్యూ డివిజన్ కేంద్రం తీసుకొని వచ్చింది తాను అని మూలాలను వదిలిపెట్టి పాలసీ ప్రకారం మెడికల్ కాలేజ్ ఇస్తే తన కృషి వల్లే వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మెడికల్ కాలేజీ పెట్టాలంటే 250 పడకల ఆసుపత్రిగా జీతీయ ఆరోగ్యమిషన్ ద్వారా నర్సంపేట ఆసుపత్రిని అభివృద్ధి చేసినందుకే నేడు మెడికల్ కాలేజీ రావడానికి దోహద పడిందని గుర్తు చేశారు. తాను శాసనసభ్యులుగా పనిచేసిన కాలంలోని నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని నాడు నేను చేసిన అభివృద్ధి వల్లే నేడు అది సాధ్యమైందని అన్నారు. గతంలో మీరు ఇచ్చిన హామీలు జూరాల టు పాకాల, మిర్చి పరిశోధన కేంద్రం, సిడబ్ల్యుసి ఆమోదం లేకుండా ప్రాజెక్టు చేసట్టకూడదని కనీస అవగాన లేని ఎమ్మెల్యే నీవని నేను పాదయాత్ర చేసిన చేస్తే గోదావరి జలాలు వచ్చాయని జిల్లా కేంద్రం కావాలని ధర్న చేసామని అన్నారు. నర్సంపేట పట్టణం టిఆర్ఎస్ నేతలతో రియల్ ఎస్టేట్ దందాకు అడ్డాగా మారిందని, రికార్డులో ఉన్న గ్రీన్ లాండ్ ఏరియా దురాక్రమనలకు గురయినియో స్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన 66 కోట్ల నిధులతో నర్సంపేట పట్టణం అభివృద్ధి జరుగుతున్నదని, నేను తెచ్చానని చెప్పితే ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా వస్తె అది కూడా తానే తెచ్చానని చెప్పుకోవడం దిగజారి తరానికి నిదర్శనం అని ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డని చెప్పుకోవడం ఎమ్మెల్యే దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు.




## కూర గ్రామంలో హెల్త్ మేళా




జైనథ్, ప్రభాతవార్త: మండలంలోని కూర గ్రామంలో శుక్రవారం హెల్త్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కుటుంబ నియంత్రణ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. అందులో టెంపరరీ, పర్మినెంట్ మెథడ్స్ గురించి చెప్పడం జరిగింది.అనంతరం ఫ్యామిలీ ప్లానింగ్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ పల్లవి,ఏఎన్ఎంఎస్ వెంకటమ్మ, పుష్పలత, ఆశా వర్కర్లు లక్ష్మీ, భోజమ్మ, మీనా విజయలక్ష్మీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆశీర్వాదమేవ్వరికి..?

## -అధ్యక్ష పీఠం కోసం పలువురు ప్రయత్నాలు ..? -జడ్పీచైర్మన్ మరణాంతరం ములుగు జిల్లా బీఆర్ఎస్‌లో వర్గపోరు ..? -గ్రూపుల గలాటాలో బీఆర్ఎస్ ..?

ములుగు క్రైం, ప్రభాతవార్త : ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం కోసం పలువురు సీనియర్ రాజకీయ నేతలు అధిష్టానం పెద్దల దగ్గర క్యూ కడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సమాయత్తమవుతున్న వేళ ములుగు జిల్లాలో ఉద్యమానికి ఊపిరిలూదిన ముద్దుబిడ్డ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆకస్మిక మరణాంతరం కార్యకర్తల్లో అంతులేని విషాదం నెలకొంది. జడ్పీచైర్మన్ మృతితో ఖాళీ అయిన జడ్పీచైర్మన్ పదవిని ప్రస్తుత వైస్ జడ్పీచైర్ పర్సన్‌గా ఉన్న బడే నాగజ్యోతి జడ్పీచైర్ పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం ఖాళీగా అయ్యింది. కుసుమ జగదీశ్వర్ మరణాంతరం వరకు ఆయన మాట జవదాటకుండా కలిసి కట్టుగా ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు విశేష కృషి చేసిన కార్యకర్తల సమావేశాలలో కొందరూ రాష్ట్ర స్థాయి నేతలతో మంతనాలు సాగిస్తూ కొందరు మా ప్రాంతం నాయకుడికే అధ్యక్ష పీఠం కట్టబెట్టాలంటే, మా ప్రాంతం నాయకుడికి అధ్యక్ష పదవి కావాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తుంది. ఈ అధ్యక్ష పీఠం లొల్లిపై క్షేత్రస్థాయిలో కేసీఆర్, కేటీఆర్ అండ్ టీం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వినికిడి. ప్రత్యక్షంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం తనకే కావాలని ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. కార్యకర్తల స్థాయి నుండే ఈ ప్రచారం బాగా జరుగుతోంది. ఈ అంకంలో కాకులమర్రి లక్ష్మణ్‌బాబుకు ములుగు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా అని సోషల్ మీడియా వేదికగా బీసీ సెల్ అధ్యక్షులు తెలియజేయడంతో ములుగు జిల్లాలో అధ్యక్ష పీఠం కోసం గ్రూప్ రాజకీయాలు వేడెక్కాయి. ములుగు జిల్లాలో విస్తృత పర్యటనలతో ప్రజల గుండెల్లో సుస్థిర ఏర్పరచుకుని బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ మొదటి నుండి ముందుండి మమ్మల్ని నడిపించిన నాయకుడు లక్ష్మణబాబు అని కొందరు కార్యకర్తలు లక్ష్మణ్‌బాబుకు మద్దతు పలుకుతున్నారు. ఇదే కేవలో కొందరు కార్యకర్తలు వత్సవాయి శ్రీధర్‌వర్మకి ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం ఇవ్వాలని పలు వేదికలుగా ప్రకటనలు చేశారు. అధ్యక్ష పీఠం రేసులో వీరిద్దరితో పాటు తెరాస పార్టీ ఆవిర్భావం నుండి గులాబీ జెండా చేతబట్టి వాడ వాడన ఉద్యమకాంక్ష రగిలించి, ఉద్యమాన్ని తారా స్థాయిలో నిలిపేందుకు విశేష కృషి చేసిన తుమ్మ మల్లారెడ్డి ఒకరు. తుమ్మ మల్లారెడ్డి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు చేపడితే ములుగు జిల్లాల బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు మరింత బలం చేకూరుతుందని ఒక వర్గం వాదన. ఇదే కోణంలో కన్నాయిగూడెం మండల రైతు బంధు సమితి జిల్లా నాయకులు పల్లా బుచ్చయ్యకి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఇవ్వకపోతే కన్నాయిగూడెం మండలం నుండి బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని సోషల్ మీడియా వేదికగా పలువురు కార్యకర్తలు సందేశాలు పంపడం ద్వారా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతుందో అంతుబట్టకుండా ఉంది. మాజీ మంత్రి కుమారుడు కూడా అధ్యక్ష పీఠం కోసం పావులు కదుపుతున్నట్లు వినికిడి. రానున్నది ఎన్నికల కాలం కావడంతో అధిష్టానం పెద్దలు ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పదవిని ఎవరికి కట్టబెట్టాలో అనే సమాలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న ఆశావాహకులకు కార్యకర్తలలో ఉన్న స్థానం ఏంటి, పూర్వాశ్రమంలో ఆ నాయకుల చరిత్ర ఉంటే అక్రమ దందాలు, భూములు ఆక్రమణ వంటి వ్యవహారం ఏమైనా ఉందా.. ఆర్థికంగా వారి పరిస్థితి ఏమిటి, రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీని తమ వాగ్ధాటితో పోటాపోటీగా నిలువరించగలరా ..! వంటి తదితర అంశాలపైన దృష్టి సారిస్తూ వారికి సంబంధించిన పూర్తి ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా అధిష్టానం ముందడుగు వేయనుందని సమాచారం. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా దీటైనా, సమర్థుడైన నాయకుడికి పట్టం కట్టి ములుగు గడ్డపై గులాబీ జెండాను రెపరెపలాడించే నాయకుడు కావాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఒక తాటిపై తీసుకెళ్తూ పార్టీ గెలుపుకు విజయ శంఖారావం పూరించే ఆ సమరయోధుడు ఎవరో, అధిష్టానం ఆశీర్వాదమెవ్వరికో తెలియాలంటే కొంత కాలం ఆగాల్సిందే ...

### -కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



నేను ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కావాలని 90 శాతం కార్యకర్తలు కోరుకుంటున్న మాట వాస్తవం. నేను బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పెద్దల నిర్ణయానికి కట్టుబడి జిల్లా జడ్పీచైర్మన్ పదవిని త్యాగం చేశా. ఏది ఏమైనా ఈ సారి ములుగు జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం లక్ష్యంగా పనిచేస్తా.

### -వత్సవాయి శ్రీధర్‌వర్మ : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



పార్టీ ఎజెండానే నా ఎజెండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా. వ్యక్తి పూజకు స్వస్తి పలికి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చా. పత్రిక ప్రకటన ద్వారా జిల్లా అధ్యక్ష పీఠం శ్రీధర్‌వర్మకు ఇవ్వాలని కార్యకర్తల మనోభావాల నిర్ణయం. పార్టీ పెద్దల ఆదేశాలే శిరసా వహిస్తూ పార్టీ అభివృద్ధి కట్టుబడి ఉంటాం.

### -బడే నాగజ్యోతి : జడ్పీచైర్మన్ ములుగు జిల్లా



ముఖ్యమంత్రి కేసిఆర్ మాటే మా బాట. పార్టీ నిర్ణయానికి శిరసా వహిస్తూ ములుగు జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తగా కట్టుబడి ఉంటా. మా పార్టీలో వర్గ విభేధాలు లేవు. అందరం కేసిఆర్ నిర్ణయంతో సమిష్టిగా ఒకే మాటగా ముందుకు పోతాం.

### -పల్లా బుచ్చయ్య : రైతు బంధు సమన్వయ సమితి ములుగు జిల్లా అధ్యక్షులు



కన్నాయిగూడెం మండలంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నన్ను బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఉండాలంటున్న మాట వాస్తవమే. 35 సంవత్సరాల పైగా రాజకీయ అనుభవం ఉన్న నాకు ఒక వేళ పెద్దలు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగిస్తే అందరి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తాను. పార్టీ పెద్దలు నిర్ణయమే నాకు ముఖ్యం.

### -తుమ్మ మల్లారెడ్డి : టీఆర్ఎస్ ఉద్యమ నేత



ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ పదవి ఆశిస్తున్న టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో అట్టడుగు స్థాయి నుండి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ పుట్టుక నుండి నేటి వరకు కూడా పార్టీ పటిష్టతకు విశేష కృషి చేస్తాను. వేరే ఎవరికైనా అధ్యక్ష పదవి ఇచ్చినా కూడా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ములుగు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తా.

# ములుగు ఎమ్మెల్యే టికెట్‌కు అన్ని రకాలుగా అర్హుణ్ణి

**ఎంపీగా ములుగు ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తాం**

**ములుగు ప్రాంత అభివృద్ధికి ఇంకా తీవ్రంగా కృషి చేస్తున్నా**

**50 ఏళ్లుగా నెరవేరని ప్రజలు ఎదుర్కొన్న సమస్య బూర్గుపేట**

**మత్తడి హైలెవల్ బ్రిడ్జి మంజూరుకు రూ. 1 కోటి 15 లక్షలు**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్**



**ములుగు, జూలై 14, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీలో తాను క్రియాశీల రాజకీయాలు పోషిస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నానని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నుండి తాను ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని, ఎమ్మెల్యే టికెట్‌కు తాను అన్ని రకాలుగా అర్హుడినని ఆయన పేర్కొన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే సిఎం కేసిఆర్ సహకారంతో ములుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. ప్రస్తుతం తన స్వంత మండలమైన వెంకటాపూర్ మండలంలోని మారేడుగొండ (బూర్గుపేట) చెరువు వర్షాకాలంలో సుమారు మూడు నెలల పాటు మత్తడి పోసినప్పుడు లోతట్టు గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయని, దీనితో ప్రజలు ఎంతో అసౌకర్యానికి గురవుతారని ఆయన అన్నారు. తాను ఎంతో పట్టుదలతో ఆర్ అండ్ బి అధికారులతో ఎస్టిమేషన్ వేయించి ప్రభుత్వానికి నివేదిక పంపించి హై లెవల్ బ్రిడ్జికి రూ. 1 కోటి 15 లక్షలు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వెంకటాపూర్ మండలం లోని రామప్ప చెరువు నుండి వెంకటాపూర్, జవహర్ నగర్, లింగాపూర్, ఎల్లారెడ్డి పల్లె, నర్సింగాపూర్, పట్వారిపల్లె, లక్ష్మీదేవిపేట మీదుగా బూర్గుపేట, రామకిష్టాపూర్ వరకు గ్రావిటి కెనాల్ కావాలని ప్రజలు కోరుతున్నారని, దీనిని సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో కేసిఆర్ వెంట నడిచి రాష్ట్ర సాధన వరకు ఉద్యమించానని సీతారాం నాయక్ తెలిపారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చి మహబూబాబాద్ ఎంపీగా గెలిచి 16వ లోక్ సభలో తొలి తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టినట్లు ఆయన వివరించారు. తాను ఎంపీగా ములుగు నియోజకవర్గంలో ఎన్నో ప్రజాప్రయోజనకరమైన అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కోసం ఆలయ ప్రాముఖ్యతను లోక్ సభలో మూడు సార్లు ప్రస్తావించి గుర్తింపు రావడంలో సఫలీకృతులైనట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న గట్టమ్మ గుడి నుండి పసరా వరకు 28 కిలోమీటర్లు జాతీయ రహదారి నిర్మాణం పూర్తిచేయడంతో పాటు బొగ్గులవాగు పై రెండవ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని అనా న్నరు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజవర్గంలో 7 ఏకలవ్య పాఠశాలల మంజూరు, అందులో ఒకటి ములుగు కొత్తగూడలో స్థాపించేలా చర్యలు తీసుకున్నానని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో ములుగుతో పాటు పార్లమెంట్ నియోజకవర్గంలో కోట్ల విలువైన సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయించానని, ములుగు ప్రాంతంలో దివ్యాంగులకు పరికరాల పంపిణీ చేయడం జరిగిందని సీతారాం నాయక్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్‌ల పూర్తి సహకారంతోనే ములుగు ను సమగ్రాభివృద్ధి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాకు ఏడు సబ్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ల మంజూరు చేయించడం, జిల్లా కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయించడం తన కృషి ఫలితంగానే జరిగాయని అన్నారు. నారాయణపూర్ గ్రామం నుండి అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో బస్సు సౌకర్యం కల్పించానని, ప్రధాన మంత్రి గ్రామీణ యోజన ద్వారా రూ.500 కోట్లతో గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. బూర్గుపేట చెరువులోకి దేవాదుల నీటిని మళ్లించేలా చర్యలు దాసుకున్నానని, లక్నవరంలో కోటి రూపాయలతో జింకల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఏటూరునాగారం లో చిల్డ్రన్స్ పార్కు, గోవిందరావుపేట గ్రామానికి రూ. 15 లక్షలతో మంచినీటి సౌకర్యం, వెకంటాపూర్ నుండి చెల్పూరుకు డబుల్ రోడ్డు ఏర్పాటు, రామప్ప దేవాలయం నుండి చెరువు కట్టవరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేయించనైనదని వివరించారు. ములుగు నియోజవర్గంకు కేంద్రీయ విద్యాలయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, గిరిజన యూనివర్శిటీ మంజూరుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు సీతారాం నాయక్ తెలిపారు. ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు పలుమార్లు ప్రయత్నం చేయడం జరిగిందని, మేడారం జాతరకు జాతీయ పండుగ హోదాకు కేంద్రం నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్ర సమ్మయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కూరేళ్ల రామాచారి, డీసీసీబి చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ దగ్గు ప్రభాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు చీకుర్తి మధు, నడిగొట్టు సుదర్శన్, నరెడ్ల విజెందర్, చిర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్ ఔదార్యం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని పలు మృతుల కుటుంబాలను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రంలోని కాగితాల సుదర్శన్, పత్తిరి రాజు, లక్కాకుల సతీష్, యలమర్తి బాబు, గురుకు స్వరూప అనారోగ్యంతో మరణించగా మృతుల కుటుంబాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, బీసీ సెల్ ములుగు మండల అధ్యక్షులు పాడాల ఓం ప్రకాష్, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన మిత్ర బృందం



**ఏటూర్‌నాగారం, జూలై 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 1990- 1991 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తన తోటి మిత్రుడు జాకీర్ హుస్సేన్ మరణించడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని మిత్రుని సోదరి వివాహానికి తోటి బృంధం రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని మిత్రుని తల్లి జైనాభీకి అందించి మిత్రుడు లేకున్నా స్నేహమంటే ఇదేరా అంటూ మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో కూడా మిత్రుడు మృతి చెందినపుడు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సంద ˇర్భంగా మిత్రుడి తల్లి, సోదరి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న మమ్మల్ని ఆర్థికపరంగా ఆదుకుంటూ మాకు అండగా ఉన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి పదీప్‌రావ్, ఇర్సవడ్ల భిక్షపతి, చంద్రశేఖర్, ఆరీఫ్, వలీబాబా, బ్రహ్మం, జలీల్, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**వెంకటాపురం(నూగూరు), జూలై 14, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా మంజూరు అయిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమం స్దానిక తాహశీల్దార్ కార్యలయంలో నిర్వహించారు. మెత్తం పదకోండు మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే పోదెం వీరయ్య చెక్కులు పంపిణీ చేశారు ఈసందర్భంగా అయనల మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సాయంను లబ్దిదారులు వినియోగించుకోవాలని పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తును కూడా అధికారులు పరిశీలించి త్వరితగతిన లబ్దిదారులకు అందేలా చూడలని అధికారులను అదేశించారు ఈకార్యక్రమంలో తాహశీల్దార్ అంటి నాగరాజు, సర్పంచ్ చిడెం యామిలి, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసిలు గార్లపాటి రవి, కోండపర్తి సీతాదేవి, సోసైటీ అద్యక్షుడు చిడెం మొహన్‌రావు, తెల్లం వెంకట్రావ్ తదితరులు పాల్గోన్నారు.

## బరిగలపల్లిలో గ్రంథాలయ వారోత్సవాలు

**పఠనోత్సవానికి హాజరైన బద్దం సుదర్శన్ రెడ్డి**



**ములుగు, జూలై 14, ప్రభాతవార్త :** మండలంలోని బరిగలానిపల్లె ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పఠనోత్సవ కార్యక్రమ ం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులకు తరగతుల వారీగా కనీస సామర్థ్యాలు వస్తున్నావా లేవా పరీక్షించడం జరిగింది. విద్యాశాఖ అందించిన గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అందమైన పుస్తకాలు పెద్ద పెద్ద అక్షరాలతో పదాలు, వాక్యాలు కథల రూపంలో ఉండటం వలన విద్యార్థులు మరింత ఎక్కువ నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన [illegible] మరియు సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసిన వైద్య సిబ్బంది

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



మండలంలోని రోహీర్ పిహెచ్‌సి పరిధిలోని ఆకులవారి ఘనపూర్-3, హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో 26 మంది లబ్ధిదారులైన మహిళలకు కేసీఆర్ న్యూట్రిన్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూచరిత, పిహెచ్‌సీ రోహీర్ స్టాఫ్, సిహెచ్‌ఓ శారద, సూపర్వైజర్ కమల, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల పాలు వద్దంటున్న డీడీ ధన్‌రాజ్

## విజయడైరీ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 14 ప్రభాతవార్త : పాడి రైతులు పాలు పోస్తామంటే వద్దంటూ పాలసేకరణ పైన దృష్టిపెట్టకుండా రైతుల పైన డీడీ ధన్‌రాజ్ జులుం చేస్తున్నారని విజయడైరీ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ ఆరోపించారు. శుక్రవారం రమేష్‌మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన పాడి రైతులు మునిగల సంపత్, నీల సోమన్న, గాండ్ల రాజు, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, సత్తురవి, సత్తురాజు, గోనెల రాజేందర్, నక్కరవిలకు సంబంధించిన డైరి ఫామ్ రైతులవి దాదాపు ఒక్కరోజుకు 2500లీటర్ల పాలసేకరణ జరుగుతుందని తెలిపారు. ఆ పాలను విజయడైరీకి పోయాలని కొంతమంది సొసైటీ అధ్యక్షులు, సూపర్‌వైజర్, మేనేజర్‌లు వెళ్లి రైతులను అడిగి పాలు తీసుకరావడం జరిగింది. ఐతే ఆ రైతులు గతంలో ప్రైవేటు డైరీకి పాలుపోసే వారు కాబట్టి వారి పాలు తీసుకుంటే మిమ్మలినన నౌకర్ల నుంచి తొలగించి ఇంటికి పంపిస్తానని సూపర్‌వైజర్, మేనేజర్‌లను జనగామ డీడీ ధన్‌రాజ్ బెదిరింపులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విజయడైరీతోపాటు ప్రైవేటు డైరీలు నల్గొండ మదర్‌డైరి, కరీంనగర్ డైరీ, ముల్కనూర్‌లకు కూడా పాలుపోసే పాడిరైతులకు లీటర్‌కు 4రూపాయలు ఇన్సెంటివ్ ఇస్తున్నారని తెలిపారు. ఇక ప్రైవేట్ డైరీల వారు విజయడైరీకి అంటే లీటర్‌కు ఒక్కరూపాయి ఎక్కువగా ఇచ్చుకుంటు డైరీ ఫామ్ రైతులకు అదనపు లీటర్‌కు రెండురూపాయలు ఇవ్వడం వలన పాడిరైతులు అందరు ప్రైవేట్ డైరీలకు మొగ్గుచూపుతున్నారన్నారు. విజయడైరీలో నాలుగురూపాయలు ఇన్సెంట్ టైమ్‌కు రాక పాడిపశువుల దాణా ఖర్చులు భారీగా పెరగడం వలన పాడిరైతులు ఎక్కువ డబ్బులు ఎక్కడ వస్తే అక్కడికి వెళ్లుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయడైరీకి మంచి చైర్మన్‌ను నియమించడం వలన చరిత్రలో కూడా అంతరేట్ పెరగని పాలరేట్ ఈ సంవత్సరంలో పెంచారని తెలిపారు. ప్రైవేటు డైరీల దోపిడికి ఒక్కొక్కరు బయటికి వచ్చి విజయడైరీకి పాలు పోయాలనే ఉద్దేశంతో పాలుపంపిస్తే జనగామ డీడీ మాత్రం రాజకీయ నాయకునిలా ఆఫీసుకే పరిమితం అవుతు పాడిరైతులపైన నేనే రాజు నేనే మంత్రి నాకెవ్వరు ఎదురు లేరనే చందంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాడిరైతులకు నచ్చినటువంటి క్యాలిసియం, మీంద్రాల్ మీక్షర్ కొత్తకొత్త కంపెనీలకు సంబంధించిన వాటిని తీసుకోవాలని లేకుంటే బయట కొనుగోలు చేసుకోమంటు పాడిరైతులను డీడీ బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదేమని గట్టిగా అడిగినా సొసైటీ అధ్యక్షున్ని నీవు సొసైటీ అధ్యక్షునివి కావు నీ పదవి ఎప్పుడోపోయిందని చులకనగా మాట్లాడుతున్నాడన్నారు. డీడీ



ధన్‌రాజ్ జిల్లాలో ఎక్కడ మీటింగ్ పెట్టినా పాలరేట్ పెరుగుదలకు జనగామ సోమిరెడ్డి పాడిరైతుల గురించి పేపర్‌స్టేట్‌మెంట్లు ఇవ్వడం మంత్రివద్దకు వెళ్లితేనే పాలరేట్ పెరిగిందని చెప్పడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జనగామ సోమిరెడ్డిని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు అని జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్లడం లాంటివి చేస్తున్నారని ఆరోపించారు. అసలు సోమిరెడ్డి జిల్లా అధ్యక్షులు కాదన్నాకూడా డీడీ వినకుండా ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు నచ్చక పాడిరైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున విజయడైరీ పై అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని డీడీ ధన్‌రాజ్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఎమ్మెల్యే పోదెం వీరయ్య



వెంకటాపురం(నూగూరు), జూలై14, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్దానిక ఎఫ్‌సిఐ ప్రాంగణంలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పోదెం వీరయ్య హాజరైయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతోంది అని ప్రజలకు ఇచ్చిన హామిలు నెరవేర్చడంలో విఫలం అయిందని ఇందులో ప్రత్యేకంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట కక్షకట్టి మరి నిధులు మంజూరు చేయకుండా చేసింది అని తాను ఎమ్మెల్యే అయ్యు ఐదు సంవత్సారాల కాలంలో ఎన్నిసార్లు నిధుల మంజూరుకి విజ్ఞప్తి చేసిన పైసా పని చేయలేదన్నారు ఎన్నిసార్లు కలుద్దాం అన్న బిఆర్ఎస్ నాయకత్వం అసలు అందుబాటులో ఉండదని ఇటువంటి నిరంకుశ దోరణిలో ఉన్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరింత మెజారిటితో విజయం సాధిస్తాం అని దీనికోసం ప్రతి కార్యకర్త తమ స్దాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయలని వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యచరణ చేసుకోవలన్నారు. నూతన కాగ్రెస్ మండల అద్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్‌ను ఎన్నుకోవడం జరిగింది అన్నారు నూతనంగా ఎన్నికైన కమీటీ సభ్యులని అభినందించారు నియోజకవర్గం వ్యాప్తంగా మరిన్ని చేరికలు ఉంటాయి అందరిని కలుపుకోని పనిచేయలని సూచించారు ఈకార్యక్రమంలో నాయకులు తెల్లం వెంకట్రావ్, నల్లాపు దుర్గాప్రసాద్, చిడెం మొహన్‌రావు, చిడెం సాంబశివరావు, మన్యం సునీల్‌బాబు, గార్లపాటి రవి, సీతాదేవి, కాల్వ సందర్‌రావు, పల్నాటి ప్రకాశరావు, కోండగోర్ల విజయ్ తదితరులు పాల్గోన్నారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

కురవి, జూలై14, ప్రభాతవార్త

రానున్న వర్షాకాల సీజన్‌లో గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు, విద్యుత్‌శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం సీజన్‌లో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌శాఖ అధికారులు కూడా ఆయా గ్రామాలలో సకాలంలో స్పందించే విధంగా, విద్యుత్‌అంతరాయం కలుగకుండా గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిదంగా కొంతమంది సర్పంచ్‌లు మండలంలోని రేషన్‌డీలర్లు ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని విక్రయిస్తూ గ్రామీణ ప్రజలకు దొడ్డుబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహాశీల్దారుతో డీలర్లపై నిఘా ఉంచి ఎవరైతే అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారో వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ పైపులు లీకేజి అయి నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అధికారులు స్పందించి గ్రామీణ ప్రజలకు నీరందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతిశాఖ అధికారులు అందుబాటులో ఉంటూ ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో సరస్వతి, తహాశీల్దారు షఫియుద్దిన్, బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, ముండ్ల రమేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# సదరం శిబిరాలకు స్లాట్‌బుకింగ్ వినియోగించుకోవాలి

పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త : జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం నిర్వహించనున్న సదరం శిబిరం స్లాట్ బుకింగ్‌కు వినియోగించుకోవాలని దయన్న దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 19న ఆర్థోపెడిక్ విభాగంలో 30మంది కొత్త దివ్యాంగులకు, రెన్యువల్‌కు చెందిన 20మందికి పరీక్షలు నిర్వహిస్తారని, 20న మానసిక దివ్యాంగులు కొత్తవారు 10, రెన్యువల్‌కు చెందిన 10మంది, ఎంఆర్ విభాగంలో కొత్తవి 15మంది, రెన్యువల్ ఐదుగురు, 27న వినికిడి లోపం విభాగంలో కొత్తవి 25మంది, రెన్యువల్ 25మందికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మీసేవా కేంద్రాల్లో ఈనెల 15న స్లాట్లు అందుబాటులో ఉంటాయని, అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిబిరాలకు హాజరయ్యే వారు స్లాట్ బుక్ రశీదు, వైద్యనివేకలతో హాజరు కావాలని కోరారు.

# అగ్రకుల ఆధిపత్య పాలనకు చరమగీతం పాడుదాం

## బీసీల రాజకీయ ప్లీనరీ ని విజయవంతం చేద్దాం

## బీసీ సంఘం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట జూలై 14 ప్రభాతవార్త: అగ్రకుల ఆధిపత్య పాలనకు చరమగీతం పాడుతూ బిసి లు రాజ్యాధికారం దక్కిచ్చుకోవాలని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ ఎల్.బి నగర్ ముసీరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీ గోడపత్రికలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో బీసీ సంఘం సీనియర్ నాయకులు నామాల సత్యనారాయణ, రడం శ్రీనివాస్, పెండ్యాల యాదగిరి, నూనె కుమారస్వామిలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ బిసిల్లారా ఒకసారి ఆలోచించండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల రాజకీయ సాధికారితను సాధించటానికి హైదరాబాద్ లో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ప్లీనరీ ద్వారా మనమంతా ఒక్కటే బీసీలమంతా రాజకీయంగా దండుగట్టి బానిసత్వాన్ని బద్దలు కొట్టి మన రక్తసంబంధికులు ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలతో జతకట్టి ఆదిపత్య దోరల పటేల్తో ఓటు అనే ఆయుదంతో బరివీసీ కొట్లాడి మన రాజ్యం తెచ్చుకోవాలన్నారు. రేపటి భవిష్యత్ తరాల జీవితాల్లో వెలుగును నింపి వేల సంవత్సరాల క్రితం మనమే రాజులం చక్రవర్తులం అన్న చరిత్రను ఇప్పుడు నూతన రాజకీయ చరిత్రను తిరగరాయాలని గుర్తు చేశారు. ఆశించడం మాని రాజకీయాలను బీసీలు శాసించే విధంగా ముందుకు నడవాలని మన వృత్తులు వేరైనా మనమంతా ఒకటేనని చాటి చెప్పి ఓటు అనే ఆయుధంతో అసెంబ్లీ పార్లమెంటు లపై మన జెండా ఎగరవేయాలని అన్నారు. దశాబ్దాలుగా బీసీల హక్కుల కొసం రాజకీయ అధికారం కోనం నిరంతరం పోరాతున్న మన జీతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలిపే ప్రభంజనంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఉప్పెనగ మన రాజకీయ అదికారం సాదించడానికి హైదరాబాదులోని ఎల్బీనగర్ ముషీరాబాద్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగే రాజకీయ ప్లీనరీ కి నర్సంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బీసీలు తరలి మచ్చి బీసీల రాజకీయ సమద శంఖారావాన్ని పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీరంశెట్టి రాజేందర్, గూబ రాజ్ కుమార్, ఒడపెల్లి రమేష్, కురిమిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పిని కలసిన డిఎస్పి సత్యనారాయణ

మహబూబాబాద్, జూలై14, ప్రభాతవార్త

మహబూబాబాద్ డిఎస్పిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తీర్థాల సత్యనారాయణ శుక్రవారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు. మొదటగా 1995లో ఎస్సైగా విదుల్లో చేరి ములుగు, ఘనపుర్, పర్వతగిరి, దుగ్గొండి, కేసముద్రం, నల్లబెల్లి, మహబూబాబాద్ టౌన్, జనగాంలో విధులు నిర్వహించారు. సిఐగా పదోన్నతి పొంది ములుగు, హన్మకొండ, మిల్స్‌కాలనీ, చొప్పదండిలో విదులు నిర్వహించాడు. డిఎస్పిగా పదోన్నతి పొంది కరీంనగర్ ట్రాఫిక్ విభాగంలో ఎసిపిగా విదులు నిర్వహించారు. ప్రస్తుతం మహబూబాబాద్ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించారు.



వరంగల్ వార్త

# ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

## నిర్మాణ క్రమంలో నాన్యత పాటించాలి.. నర్సంపేట ఎమ్మెల్యే పెద్దిసుధర్శన్ రెడ్డి



**నర్సంపేట జూలై14 ప్రభాతవార్త:** నర్సంపేట డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్దిసుధర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేటలో రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ మంజూరు చేసిన హస్పత్రిని సంభంధిత అధికారులు స్థానిక నాయకులతో సందర్శించి నాణ్యత పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష 65వేల స్క్వేర్ ఫీట్లతో సుమారు 70కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన హస్పత్రి దాదాపు నిర్మాణ దశ పూర్తి కావచ్చిందని అన్నారు. హస్పత్రి ఎ.బి.సి మూడు బ్లాకులుగా నిర్మాణం జరుగుతుందని మరో రెండు నెలల్లో నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్నదని అన్నారు. హస్పత్రిలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని నిర్మాణం చేసేక్రమంలో ఎలాంటి అవకతవలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఏకైక మెడికల్ కళాశాల మన నర్సంపేటలో అందుబాటులోకి వచ్చిందని ఇందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ వేద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీష్‌రావు సహాకారం నర్సంపేట ప్రజలు మరవ లేనిదని ఆనందం వ్యక్తం చేశారు. హస్పత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచిస్తూ దగ్గరుండి పనులు చూసుకోవాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్టణ మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

## ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేశ్




**నర్సంపేట జూలై14 ప్రభాతవార్త:** కళాశాల హాస్టల్లు గురుకులాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వంత భవనాలను నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పరిధిలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లు గురుకులాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తూ చాలి చాలని స్థలంలో నడుస్తూ అరకొర సౌకర్యాలతో నడుస్తున్నాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పక్కా భవనాలు మంజూరు చేయాలని విద్యార్థులకు మెరుగైన నదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కెజిబివి, మహాత్మాజ్యోతీరావు పూలే ఎస్సీ,ఎస్టీ,బీసీ గురుకుల పాఠశాలలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ఉన్న పాత భవనాలు శిథిలావస్థకు చేరాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ తరుపున డిమాండ్ చేస్తున్నామని లేని యెడల విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలతో కలిసి ఆందోళణ కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొయ్యల మోహన్, నాయకులు ప్రభుకిరణ్, సురేశ్, రంజిత్, కృష్ణ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారం రైతు వేదికలో ఆయిల్‌ఫాం అవగాహన సదస్సు

**హసన్‌పర్తి జూలై14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భీమారం రైతువేదికలో శుక్రవారం ఎఇవో భాస్కర్ అధ్యక్షతన ఆయిల్‌ఫాం పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్‌ఫాం ఒక మొక్క 213 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం 193 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని రైతులకు ఒక మొక్క 20 రూపాయలకే అందుబాటులో ఉంటుందని అన్నారు. మొదటి నాలుగు సంవత్సరాలు ప్రభుత్వ తరుపున ఎరువులు సబ్సిడీకి ఎకరాకు 2100, అంతర పంటలకు 2100 అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతలు ఆయిల్‌ఫాం సాగుకు మక్కువ చూపాలని అధిక లాభాలు పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైతు భంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు, రైతు భంధు సమితి ముచ్చర్ల గ్రామ కన్వీనర్ కన్నబోయిన రాజు, నాగారం పిఎసి డైరెక్టర్ బండ సాయిరెడ్డి, దాసరి సత్యనారాయణ, బండ దేవేందర్, అనుమండ్ల సునీల్, ధర్గం రాజవీర్. ఉషశ్రీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# రెండు మండలాలకు ఒక్కటే కీ

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

## పేదల విద్యపై ముఖ్య మంత్రి కెసిఆర్‌కు చిన్న చూపు

## కుల ఆదాయ సర్టిఫికెట్లకోసం తిప్పలు పడుతున్న విద్యార్థులు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూలై 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం ఖిలవరంగల్ మండలం తహసీల్దార్ ఫణికుమార్ ను వరంగల్ తూర్పు బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఎల్లబోయిన చంద్రమోహన్ తూర్పు శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేసారు. అనంతరం కుల ఆదాయం సర్టిఫికెట్ల కోసం విధార్థులతో మాట్లాడి వారు ఎదురుకుంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నిరుద్యోగులకు కుల ఆదాయ నివాస సర్టిఫికెట్లు జారి చేయడంలో జాప్యం జరుగుతుందని ఇది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ రోజు ఖిలా వరంగల్ మండల పరిధిలోని విద్యార్థులకు నిరుద్యోగులకు కులం, ఆదాయం, నివాసం, సర్టిఫికెట్లు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని ఈ కారణంగా విద్యా సంవత్సరంలో కాళాశాలలకు అడ్మిషన్లు జరుగుతున్న తరుణంలో సర్టిఫికెట్ లేకపోవడం వలన విర్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉందని, అదేవిధంగా నిరుద్యోగులు బిసి బందును ఉపయోగించుకోలేక పోతున్నారని అన్నారు. సర్టిఫికెట్లు త్వరతగతిన జారీచేసి విద్యార్థులకు నిరుద్యోగులకు సహాకరించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ మండలానికి తహసీల్దార్ లేకపోవడం ప్రభుత్వం ఆన్ లైన్ కీ నిర్వహించే సరికి విద్యార్థులకు ఇబ్బందులు అవుతుందని అన్నారు. రెండు మండలాల్లో రిజిస్ట్రేషన్లు సర్టిఫికెట్లు ఒక్క కీతో నిర్వహించడం అధికారులకు సిబ్బందికి విద్యార్థులకు ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. వరంగల్ తహసీల్దార్ ప్రమోషన్ పై వెళ్ళాక ఇంకో తహసీల్దార్ ను నియమించడంలో ప్రభుత్వం అశ్రద్ద నిర్లక్ష్యం ఉందని అన్నారు. విద్యార్థులపై బాధ్యత ప్రజలపై ప్రేమ ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చని కెసిఆర్ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, ఐటీ సోషల్ మీడియా ఆడేపు వెంకటేష్, ఇనుముల అరుణ్, నాయకులు బైరి మురళీకృష్ణ, ఓం ప్రకాష్ కొలారియ, జక్కన్న, ఇనుముల రాజు, కాంద్రాతి శ్రీను, ఆకుతోట కిరణ్, గోగ్రె కోటి తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ సిపిని కలిసిన సిఐ గోపి



**హసన్‌పర్తి జూలై14 ప్రభాతవార్త:** హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన టి.గోపి శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా విధుల్లో పారదర్శకత పాటించాలని సామాన్యులకు పేదలకు పోలీస్ స్టేషన్‌లో సమన్యాయం జరిగేలా చూడాలని కమీషనర్ నూతన ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు.

# ములుగు బిఆర్ఎస్‌లో బలమైన అభ్యర్థిని నేనే

## మంత్రి దయాకర్‌ను కలిసిన కుడుముల

## ములుగు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అభ్యర్థన

**మంగపేట జూలై14, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ తనకు అవకాశం ఇస్తే ములుగులో గెలిచి తీరుతానని, ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నుండి తానే బలమైన అభ్యర్థినని ఈసారి తనకు ఎమ్మెల్యే టికెట్ కెటాయించాలని శుక్రవారం హైద్రాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి తనకు సంబందించిన వివరాలను కుడుముల లక్ష్మీనారాయణ అందించారు. మంగపేట మండలంలోని మల్లూరుకు చెందిన కుడుముల లక్ష్మీనారాయణ తెలంగాణా ఉద్యమంలో కీలకంగా



వ్యవహరించారని పార్టీని నమ్ముకుని ఉన్న తనకు ములుగు ఎమ్మెల్యే టికెట్ కెటాయిస్తే తప్పకుండా ములుగులో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆయన మంత్రికి తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన సర్వేల్లో ములుగు జిల్లాలో తనకే మెజార్టీ ప్రజల మద్దతు లభించిందని తెలిపారు. ములుగు జిల్లాలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్కను ఓడించాలంటే తనలాంటి బలమైన అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని మంత్రికి తెలిపారు. తనకు అవకావం కల్పిస్తే కష్టపడి అందరినీ కలుపుకుని వెళ్ళుతానని కుడుముల లక్ష్మీనారాయణ మంత్రికి తెలిపారు.

## జనగామ వార్త

# ఏబీవీపీ జనగామ నూతన నగరకార్యదర్శిగా వంశీ నియామకం

*జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :*
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జనగామ జిల్లాలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో అతిథిగా వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. దానిలో భాగంగా జనగామ నగర కార్యదర్శిగా దొంగోని వంశీని నియమిస్తున్నట్లు జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి ప్రకటించారు. గతంలో వంశీ కళాశాల ప్రెసిడెంట్‌గా, నగర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఏబీవీపీ



కార్యక్రమాలలో ఉద్యమాలలో వంశీ చాలా చురుగ్గా పనిచేస్తారని తనను నియమించారని అన్నారు. వంశీ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతున్నారని తెలిపారు. తదనంతరం వంశీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించనందుకు విభాగ కన్వీనర్ సంతోష్‌కు, ఎన్నికకు సహకరించిన జిల్లా కన్వీనర్ హృతిక్‌సాయి, తోటి కార్యకర్తలందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపట్ల అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల సమస్యలపై పోరాడుతానని తెలిపారు.

## కన్నులపండువగా చండిక అమ్మవారికి పంచామృతాభిషేకం

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీచండికాదేవికి శ్రీసూక్త విధానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీలలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

*కొడకండ్ల, జూలై 14 ప్రభాతవార్త :*



అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో శుక్రవారం జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ-బిక్షపతినాయక్, గిర్నితండా సర్పంచ్ రాజుకుమార్, కెలోతు ప్రవీన్‌నాయక్, వీరన్న నాయక్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## బాధిత జీపీ కార్మికుని కుటుంబానికి పదివేల ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 14 ప్రభాతవార్త :*
మండలంలోని చాగల్లు గ్రామపంచాయతీ కార్మికుడు ఆసారపు గట్టయ్య అనారోగ్య కారణాలతో గురువారం రాత్రి మృతిచెందాడు. ఈసందర్భంగా శుక్రవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, గట్టయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, టీఆర్ఎస్ నాయకులు కనకం గణేష్, బూర్ల రవి, భాస్కుల సామెల్, సమ్మయ్య, పొన్న రాజేష్; ఆకుల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చేపూరి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జీపీ కార్మికుల సమ్మెకు బీఎస్ఆర్ కెస్ సంఘీభావం

*రఘునాథపల్లి,జూలై 14 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఇట్టి నిరవధిక సమ్మెకు భవన నిర్మాణ కార్మికసంఘం ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ జీపీ సిబ్బంది ఇన్ని రోజుల సమ్మెచేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లేనా లేదని అన్నారు. గ్రామాలలో చెత్తాచెదారంతో మురికి కూపాలు అయినాయని, వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి కార్మిక, ఉద్యోగుల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేకుంటే సమ్మెను సాగదీస్తే కార్మికులతో సహా మేము కూడా పెద్దఎత్తున అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాతాల యాదగిరి, జిల్లా కోశాధికారి తూడి అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చిన్న పాకరత్నం, కొమ్మగల్ల క్రిష్ణ, బొమ్మర్ల యాకయ్య,కుమ్మరికుంట్ల సాయిలు, కడారి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి కర్ణాకర్, వివిధ గ్రామల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## ముక్కెర తిరుపతిరెడ్డిని కిడ్నాపర్ల చెరనుంచి క్షేమంగా విడిపించాలి

*బచ్చన్నపేట, జూలై 14 ప్రభాతవార్త :*



సామాజిక సేవ కార్యకర్త బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి తనసేవా కార్యక్రమాలతో నియోజకవర్గంలో మచిపేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని మండలంలోని ఆలీంపూర్ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల ప్రజలు రిటైరన్డ ఎంపీడీవో రామకృష్ణయ్య కిడ్నాప్, హత్య విషయం నుంచి తేరకోకముందే తిరుపతిరెడ్డి కిడ్నాప్ కావడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కిడ్నాపర్లు ఎంతటివారైనా వారి చెరనుంచి తిరుపతిరెడ్డిని క్షేమంగా విడిపించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తీసుకోవాలని అన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన సెవెల్లి సంపత్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్ తన జన్మదినం సందర్భంగా శుక్రవారం శంషాబాద్‌లోని చందన్వెళ్లి వద్ద భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలియచేశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎంఈవో నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*
పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు పరుస్తూ ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించవలసిన ఎంఈవో భగవాన్ అధికార దుర్వినియోగానికి యధేచ్ఛగా పాల్పడుతున్నారని టీపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, పి.వెంకటనర్సయ్య అన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు పరచాలని, ఏ కేడర్ ఉపాధ్యాయులను ఆ కేడర్‌లోనే సర్దుబాటు చేయాలని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని సూచించినందుకు అర్ధాంతరంగా సమావేశం మధ్యలో వెళ్లిపోవడం జరిగిందని, నేను పది మండలాలకు ఎంఈవోను నేను అందుబాటులో ఉండను, నాపై డీవోకు ఫిర్యాదు చేసుకోండని చెప్పడం బాధాకరమని అన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశాన్ని ఎన్.యాకయ్య నోడల్ అధికారి నిర్వహించి ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తిచేసి పది రోజులు కావస్తున్నప్పటికీ ఉత్తర్వులు జారీ చేయకుండా ఎంఈవో కాలయాపన ఇస్తున్నాడని అన్నారు. మండలంలో 8మూతపడిన పాఠశాలల్లో 14మంది ఉపాధ్యాయులు విద్యార్థులు లేక ఖాళీగా ఉంటున్నారని మరోవైపు సింగిల్ టీచర్‌తో కొనసాగుతున్న ఉపాధ్యాయులు పనిభారంతో ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయాలని వారు అన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*



ప్రతీ కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అనారోగ్యానికి గురైన పాలకుర్తి మాజీ ఎంపీటీసీ కమ్మగాని మంజుల, పరమేశ్వర్ కుమారుడిని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఆయనవెంట జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కె.నాగన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## దయన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్‌లైసెన్స్ మేళా

*కొడకండ్ల, జూలై 14 ప్రభాతవార్త :*
నియోజకవర్గ ప్రజలకు ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్‌ట్రస్టు ద్వారా 18సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండలపార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 17నుంచి 31వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మండలపార్టీ కార్యాలయంలో అప్లికేసన్స్ తీసుకోవడం జరుగుతుందని, యువత ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తు చేసుకునే వారు జతచేయాల్సిన పత్రాలు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండుపాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, మరిన్ని వివరాలకోసం 9492117250 / 8977003014 నంబర్లను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల జాతర



- పట్టణంలో భారీ ఊరేగింపు



కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా బోనాల జాతర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం నాడు అమ్మవారి ఆలయ పూజారి నరేంద్ర భవాని ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. 1963లో పాసి కులస్తులచే నిర్మించబడిన మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాల జాతరను ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. కొత్తగూడెం పట్టణ పురవీధుల్లో అమ్మవారి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పువాయిద్యాల నడుమ ఈ ఊరేగింపు కొనసాగింది.



## సిటీ స్టైల్ జిమ్‌కు జాతీయ స్థాయిలో రెండు బంగారు పథకాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: ఈనెల 12 నుంచి 16 వరు విజయనగరం జిల్లా రాజాంలో జరుగుతున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు రెండు బంగారు పథకాలు వచ్చినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు 83 కేజీల విభాగంలో(మాస్టర్ 4) మహమ్మద్ అబ్బాస్, బంగారు పతకం, 105 కేజీల విభాగంలో(మాస్టర్ 4), గాలి రామ్మోహన్‌రావు, బంగారు పతకం సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ.. కోచ్ జీవి రామిరెడ్డి కఠోర శిక్షణ వలనే ఈ విజయం సాధించడం సాధ్యమైందని క్రీడాకారులు పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటినట్లు కోచ్ జీవి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులనూ, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు, వి.మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ జిల్లా ఉపాధ్యక్షులు, లాయర్ తిరుమలరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు అభినందించడం జరిగింది.

## కొత్తగా పోడు కొడితే పట్టాలు వస్తాయన్నది అవాస్తవం

- అడవులను నాశనం చేస్తే చర్యలు కఠినం
- ఎఫ్‌డీవో అప్పయ్య



చంద్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త: కొత్తగా పోడు కొడ్తే పట్టాలొస్తాయన్నది అవాస్తవమని ఫారెస్టు డివిజనల్ అధికారి అప్పయ్య అన్నారు. మండల కేంద్రం చంద్రుగొండలోని ఫారెస్టు రేంజి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇకపై రిజర్వు ఫారెస్టును పోడు పేరిట నాశనం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అడవిని నాశనం చేసే వారి ప్రోత్సహించే వారి పేర్ల జాబితా ఇప్పటికే రూపొందించామన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కకుండా జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూములకు నిబంధనల ప్రకారం సర్వే చేసి అర్హులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. తిప్పనపల్లి నరగామ శివారులోని నాలుగు ఎకరాల్లో ప్లాంటేషన్ ధ్వంసం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, నిందితులను గుర్తించే ప్రక్రియ నడుస్తుందని, వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎస్‌వో వెంట రేంజి ఇంచార్జి ఎఫ్‌డీవో ప్రసాదరావు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్తువులను, ఆహార పదార్థాలను కమిటీ ద్వారా ఎంపిక

-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించడానికి, నాణ్యత గల వస్తువులను కమిటీ ద్వారా ఎంపిక చేసి సరఫరా చేయడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం డీఎం జీసీసీ కార్యాలయంలో పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర సామాగ్రి ఫుడ్ క్వాలిటీ కమిటీ సభ్యుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలకు సరఫరా చేసే నిత్యవసర వస్తువులతో పాటు బియ్యం, పప్పులు, నూనెలు, కాస్మోటిక్స్ సామాగ్రి, టెండర్ల ద్వారా నాణ్యమైన, మన్నికైన సామానులు, కమిటీ సభ్యుల సమక్షంలో శాంపిల్స్ ప్రకారము ఎంపిక చేసినవి సదరు టెండర్దారులు వాటినే సరిపరా చేస్తున్నది, లేనిది ముందుగా ఫుడ్ క్వాలిటీ కమిటీ సభ్యులు పరిశీలించిన తర్వాతనే పాఠశాలలకు సరిపడా చేయడం జరుగుతున్నదని అన్నారు. వ్యాపారులు టెండర్లలో చూపిన శాంపిల్ ప్రకారము ఆ వస్తువులు కరెక్ట్‌గా ఉన్నది, లేనిది శుక్రవారం పరిశీలించడం జరిగిందని, దినిలో చింతపండు, జీలకర్ర నాసిరకంగా ఉండడంతో వాటిని తిరస్కరించడం జరిగిందని అన్నారు. సంబంధిత జీసీసీ మేనేజర్లు ఏజెన్సీ దారులు సరఫరా చేసిన వస్తువులను బాగా పరిశీలించాలని, ఏ మాత్రం నాసిరకంగా పాడైపోయినట్లు కనిపించిన వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని, నాసిరకమైన వస్తువులు సరఫరా చేసి, పిల్లల యొక్క ఆరోగ్యాన్ని పాడు చేయకుండా చూడాలని మేనేజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంజీసీసీ విజయ్‌కుమార్, ఏసీఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటీడీఓ నరసింహారావు, జీసీసీ మేనేజర్లు నర్సింగరావు, దావీదు, హెచ్‌డబ్ల్యూఓలు లక్ష్మి, అనిత, కబీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈపీ ఆపరేటర్ల పదోన్నతికి ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాపు నందు శుక్రవారం కొత్తగూడెం డివిజన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సీగ్రేడు ఈపీ ఆపరేటర్లకు బీగ్రేడు ఈపీ ఆపరేటర్లుగా పదోన్నతికోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న మూడు సంవత్సరాలు పూర్తిచేసి దరఖాస్తు చేసుకున్న సీగ్రేడు ఈపీ ఆపరేటర్లకు మౌఖిక, రిటన్, ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించి ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించిన ఆపరేటర్లకు పదోన్నతి కల్పించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం ఆధ్వర్యంలో 22మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి కంపెనీ నిబంధనలకు అనుగుణంగా టెస్టులలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి పదోన్నతి సమాచారాన్ని త్వరలో అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దాసరి రాజశేఖర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో రెండోవిడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 14 - ప్రభాతవార్త: జిల్లాలోని విద్యార్థులకు ఆగస్టు 2023-24 విద్యా సంవత్సరానికి లభ్యమగు వివిధ ట్రేడ్‌లకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్టు, కోప ( కంప్యూటర్ కోర్సు), డీఎం సివిల్, వెల్డర్, డీఎం మెకానిక్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, డ్రస్ మేకింగ్, మెకానిక్ డీజిల్, వైర్‌మెన్, కటింగ్ అండ్ స్వీయింగ్, ట్రేడ్‌లలో రెండోసారి ప్రవేశం పొందకోరు విద్యార్థులు వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, పదవ తరగతి, 8వ తరగతి పాసైన విద్యార్థులు ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి 1.8.2023 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులు అప్పై ఏ వయస్సు వారైనా దరఖాస్తుకు అర్హులే అని తెలిపారు. ముందుగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లను స్కాన్ చేసి వాటిని పైన సూచించిన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు.

## ఢిల్లీలో ఎంపీ నామాను కలిసిన కొత్వాల



పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త: న్యూ ఢిల్లీలో విజ్ఞానయాత్ర సందర్భంగా వారం రోజులు ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీల లోక్‌సభ నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావును డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కొత్వాలతో పాటు నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కలిశారు. నామాను కలిసిన వారిలో పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, పాల్వంచ ఎంపీపీ మడివి సరస్వతి, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త**

వంట కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. నిరసన కార్యక్రమంలో భాగంగా డీఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఫిబ్రవరి 2022లో వంట కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేయటం జరిగిందని, వారికి



ఇప్పటి వరకు అట్టి వేతనాలు చెల్లించటం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. మధ్యహ్న భోజన కార్మికులకు నెలకు 26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీకాంత్, మెరుగు రమేష్, కడారి భవాని, భాగ్య, పద్మ, కోమల పాల్గొన్నారు

## జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు

**భూపాలపల్లిరూరల్, జూలై14, ప్రభాతవార్త**

గత 9 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆమ్ ఆద్మి పార్టీ శుక్రవారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ నాగులు అరవింద్ మాట్లడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి గతంలోని చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంద్ర సాయితేజ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో సదరం క్యాంపు

**భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త**



భూపాలపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సదరం క్యాంపు నిర్వహించారు. సదరం క్యాంపులో అర్హత కలిగిన వారికి సివిల్ సర్జన్ డాక్టర్ చందూనాయక్, డాక్టర్ రాజు, డాక్టర్ దివిశ, డాక్టర్ రోహిణి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం రెన్యూవల్ 35, ఫ్రెష్ 15 మందికి ఆర్థోపెడిక్, మానసిక , చెవి, మూగ అభ్యర్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, 3వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి శారదనారాయణ, ఎన్‌జివో శ్యాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రావుల శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## అడ్వకేట్ కార్యాలయంను ప్రారంభించిన ఎంఎల్ఎ గండ్ర

**భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం అడ్వకేట్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్‌కు చెందిన కార్యాలయంను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తోటి అడ్వకేట్‌ల సమక్షంలో కార్యాలయంను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న టీబీజీకేఎస్ నాయకులు

**భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత బత్తుల వెంకటేశ్వర్లు కూతురు ఇనపనూరి హిమవరం ప్రియాంక కూతరు శ్రీనిక అన్న ప్రాసన కార్యక్రమంలో పలువురు నాయకులు హాజరయ్యారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా పాల్వంచ పెద్దమ్మగుడి వద్ద నిర్వహించిన శ్రీనిక అన్న ప్రాసన కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ ఎండి రజాక్, రీజియన్ సెక్రటరి కూసన వీరభద్రం, ఫిట్ సెక్రటరి చిలక రాజయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరి సకినాల మల్లయ్య, వినయ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## దళితబంధులో మాలలకు సమన్యాయం కావాలి

**- మాలమహానాడు ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్షా**

**కొత్తగూడెం టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**

దళితబంధు పథకంలో మాలలకు సమన్యాయం కావాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక పోస్టాఫీస్ అంబేద్కర్ సెంటర్‌లో ఒకరోజు నిరసన దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధులో మాలలక ప్రాధాన్యత కలిపించి మూడో విడత దళితబంధు 50 శాతం మాలలకు కేటాయించాలని, రెండో విడత దళితబంధులో మాలలకు అన్యాయం జరిగిందని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రాము, దాసరి అశోక్, కల్పన, రవి కిరణ్, సంతోష్ కుమార్, సంపత్, ఓదెలు, బదుగు భాస్కర్‌రావు, రాజేష్, విజయలక్ష్మీ, రమాదేవి, స్వర్ణలత, నరేందర్, మోహన్‌రావు, రామస్వామి, సతీష్, మోహన్, మూర్తి, సోమరాజు, కార్తీక్, ప్రవీణ్, కిరణ్, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

**ములకలపల్లి, జూలై 14 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగ కార్మికసంఘం జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలపై చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శుక్రవారం ప్రజాప్రతినిధులకు సమ్మెలో డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం కోఆప్షన్ సభ్యులు జబ్బార్, వైస్ ఎంపీపీ కొడుమూరి పుల్లారావు ఆధ్వర్యంలో కార్మికులకు భోజనం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలు మోహరామణి, నూపా సరోజిని, తాటి తులసి, ఎస్.సునీత, వీవోల సంఘం కనకమహాలక్ష్మి, ఎం.మహాలక్ష్మి, విజయ్, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీపీఎం పాల్వంచ మండల కార్యదర్శి కాండబోయిన వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పాల్గొన్నారు.

## వీధి స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏఈని కలిసిన టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ

**-రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని సర్పంచ్‌కు ఫోన్**

**ములకలపల్లి, జూలై 14 ప్రభాతవార్త :**

ములకలపల్లి పంచాయతీ విజయపురి కాలనీలో టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ శుక్రవారం పర్యటించారు. అక్కడ కాలనీవాసులు సమస్యలు వివరించడంతో వీధి స్తంభాలు లేక వీధిలైట్లు అమర్చకపోవడంతో స్థానికులు, చిన్నారులు ఇబ్బందుల పాలవుతున్నారని గుర్తించి ఈ విషయాన్ని ఏఈ లక్ష్మినరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి సమస్య వివరించి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం రోడ్డు, డ్రైనేజీలు లేక మంజూరు అయినా పనులు చేయకుండా వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్పడంతో సర్పంచ్‌కు వగ్గెల పూజ ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని మాట్లాడారు. మండల నాయకులు కొప్పుల రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, బుగ్గరపు సత్యనారాయణ, జహీర్, కొంద్రు భాస్కర్, కారం రాజు, వార్డుసభ్యులు రమాదేవి, బూసి పాండురంగ, మండలపల్లి వార్డుసభ్యులు సిరినేని వెంకయ్య, ఎస్సీ సెల్ దమ్మపేట మండల అధ్యక్షుడు తిరుపతిరావు, అశ్వారావుపేట యువ నాయకులు దాసరి పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ఎత్తు పెంచాలని నిరసన

**చంద్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త:**

మండల కేంద్రం చంద్రు గొండలోని జూలూరు పాడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సీసీ రోడ్ల ఎత్తు పెంచాలని వరద బాధితులతో కలిసి సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఇండ్లలోకిపెద్ద ఎత్తున వరదనీరు నిలిచిన విషయం విధితమే. ఈ క్రమంలో సీపీఎం నాయకులు వరద బాధితులను పరామర్శించారు. ముందు చూపు లేకుండా లోతట్టులో సీసీ రోడ్ల నిరానమణాలు చేయడం మా పాలిట శాపంగా పరిణమించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నాయని వాపోయారు. మరోవైపు డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడం వరదనీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో చినుకు పడితే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని బాధితులు ఆందోళన చెందారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సత్వరమే స్పందించి చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు పెద్దిని వేణు, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్

**రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న బిఆర్ఎస్**

**భూపాలపల్లిరూరల్, జూలై14, ప్రభాతవార్త**

రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రేస్ పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ అమలు చేస్తామన్న రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల పాటు కరెంట్ ఇస్తున్నామని చెప్పి, ప్రవేట్ విద్యుత్‌ను ఇతర సంస్థల నుండి అధిక ధరలకు కొనుగోలు చేస్తూ కమీషన్ దండుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు చాలీ చాలని ఉచిత విద్యుత్ ఇస్తూ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. కాంగ్రేస్ పార్టీలో గెలిచిన గండ్ర వెంకటరమణారెడ్డి రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతం కలపటం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చల్లూరి మధు, ఇస్లావత్ దేవన్, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, బట్టు కర్ణాకర్, తోట రంజిత్, అంబాల శ్రీనివాస్, రజనీకాంత్, పృధ్వీ, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళపై జిపి కార్మికుల విన్నూత్న నిరసన



*గార్ల, జులై14 ప్రభాతవార్త:*

జీపికార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిబాండ్ చేస్తు సిఐటియు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా 9వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల నిరవధికసమ్మెలో కార్మికులు నల్లగుడ్డతో కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్ళపై విన్నూత్నంగా నిరసన వ్యక్తం చేస్తు ప్రభుత్వం నిర్లక్ష్యంవీడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. శుక్రవారం తెలంగాణ జనసమితి రాష్ట్రసభ్యులు గిన్నారపు మురళి తారకరామారావు, ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి, మండలబాధ్యులు కొత్తపల్లి వెంకన్న,లు భవననిర్మాణ కార్మికుల సంఘం నాయకులు తాళ్ళూరి రవీందం మేస్త్రీ, షేక్ మౌలానా మేస్త్రీ,లు వేర్వేరు కార్యక్రమాల్లో సమ్మెశిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి పాల్గొని వారు మాట్లాడారు. పారిశుద్ధ్యకార్మికులు విధుల్లో లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం అంటురోగాలు వ్యాప్తిచెందే ప్రమాదం ఉందన్నారు. కరోనా మహమ్మారి విజృంభన సమయంలో గ్రామపంచాయితీ కార్మికులు ప్రాణాలు సైతం లెక్కచేయక విధులు నిర్వర్తించారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని విడనాడి గ్రామపంచాయితీ కార్మకుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్, పంచాయితీ కార్మికులు సైదులు, ఉపేందర్, తిరుపతయ్య, కిషన్, కుమార్, కిషోర్, దేవిలాల్, రాందాస్, దర్బార్, రాజేష్, ప్రేమ్‌కుమార్, మంగలిశ్రీను, వీరస్వామి, జిపిసిబ్బంది, తదితరులున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌ను దొరకబట్టిన పోలీసులు



*గార్ల, జులై14 ప్రభాతవార్త:*

పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌ను పోలీసులు ఎట్టకేలకు దొరకబట్టి బాధితురాకి అందించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య రజిత గతనెలరోజుల క్రితం సెల్‌ఫోన్ పోయినట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేయడం జరిగిందని పెర్కొన్నారు. కొత్తగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్ట్రేషన్(సిఈఐఆర్) ద్వారా సెల్‌ఫోన్ ఎక్కడపోగొట్టుకున్నా, చోరికిగురైనా అట్టి సెల్‌ఫోన్‌ను వెతికిపట్టుకోవడంలో ఎంతో చేయూతనిస్తుందని పెర్కొన్నారు. సంబందిత వెబ్‌సైట్‌లో లాగిన్‌కావాలని పోయిన చరవాణి నెంబర్లు, సంబందిత వివరాలను అప్‌లోడ్ చేసి వచ్చిన ఐడినెంబర్ ద్వారా ఫోన్ వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగిలించబడినా వెంటనే సమీపం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన పెర్కొన్నారు. సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు. మొబైల్‌ఫోన్ పోగొట్టుకున్న మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య రజితకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అందించడం జరిగిందని తెలిపారు.

## బస్‌పాసుల దరఖాస్తులు స్వీకరణ

*గార్ల, జులై14 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మహబూబాబాద్ డిపో ఆద్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో దివ్యాంగుల బస్‌పాసుల కోసం ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని డిపోకు సంబందించిన సిబ్బంది ఆకుల వెంకటేశ్వర్లు, రాము తెలిపారు. దివ్యాంగుల నుండి 24ధరఖాస్తులను స్వీకరించడం, ధరఖాస్తుతో పాటు జతచేసిన ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికేట్, పాస్‌ఫోటో, సెల్‌నెంబర్, వివరాలు సరిగా ఉన్నవి పరిశీలించడం జరిగిందని, నాలగురోజుల వరకు ధరఖాస్తు చేసుకున్న వారికి బస్‌పాస్‌లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు.



## విద్యార్థినులకు అవగాహన



*మహబూబాబాద్ రూరల్, జూలై14, ప్రభాతవార్త*

జిల్లాలోని ధర్మన్నకాలనీలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సఖి అకౌంటెంట్ కృష్ణవేణి, పారామెడికల్ షాజహాన్‌లు పాల్గొని సఖి ద్వారా అందించే ఐదు రకాల సేవలు 1.కౌన్సిలింగ్ సేవలు, 2.న్యాయ సహాయం, 3.తాత్కాలిక వసతి, 4.వైద్యసహాయం, 5.పోలీస్ సహాయంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా టోల్‌ఫ్రీ నెంబర్లు 100,181,1098, హెల్ప్‌లైన్ నంబర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది, చిల్డ్రన్‌ఫౌండేషన్ షేర్ కైలాష్ సత్యర్థి, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 18న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

*మహబూబాబాద్, జూలై14, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 18న ఉదయం 11.30గంటలకు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి సంబందిత కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## 17న కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా సదస్సు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై14, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జయప్రదం కోసం ఈనెల 17న జిల్లాకేంద్రంలోని జగన్నాధం భవన్‌లో ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఆయా సంఘాల ప్రతినిధులు కుంట ఉపేందర్, నర్ర శ్రావణ్, బిల్లకంటి సూర్యనారాయణ, హెచ్.లింగన్న, ఎస్.కె మదార్‌లు తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టుబానిసలుగా మార్చడం కోసం కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. దేశంలో నిత్యవసర సరకుల ధరలు ఆకాశానంటుతున్నా కార్మికుల కనీస వేతనాన్ని పెంచడానికి మాత్రం చేతులు రావడం లేదన్నారు. రాష్ట్రంలో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని, మిగిలిన షెడ్యూల్డ్ పరిశ్రమల్లో జీవోలు విడుదల చేయాలని తదితర డిమాండ్‌లతో క్విట్‌ఇండియా స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవడం కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఆగస్టు నెలలో ఆందోళనలు నిర్వహించనున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 17న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా కార్మిక సంఘాల జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వెలుగు శ్రావణ్, పర్వత కోటేష్, పి.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మున్నూరుకాపు నూతన కమిటీ ఎన్నిక



*మరిపెడ, జూలై 14, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లంపేట గ్రామంలో మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గుండా రఘుపతి, ఉపాధ్యక్షులుగా ఆవుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి, సహాయకార్యదర్శిగా సారంగుల రమేష్, కోశాధికారి చందా కొండలరావులను ఏకగ్రీవంగా మున్నూరుకాపు సంఘం నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కృషిచేస్తామన్నారు. వారి ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొలుసు చోరి

*మరిపెడ, జూలై14, ప్రభాతవార్త*



బంగారు నల్లపూసల గొలుసు చోరి జరిగిన సంఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం-విస్సంపల్లి రోడ్డు మార్గమద్యలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన గజ్జి లింగమ్మ మహబూబాబాద్ నుండి విస్సంపల్లికి ఆటోలో వస్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెం నుండి విస్సంపల్లి రోడ్డు మార్గమద్యలో ఆటో డ్రైవర్ లింగమ్మ మెడలోని గొలుసును లాక్కొని ఆమెను కిందకు దింపి వెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



*మరిపెడ, జూలై14, ప్రభాతవార్త*

మరిపెడ మండలకేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్‌పుస్తకాలను ప్రధానోపాద్యాయురాలు డిఎస్పిఎన్ మాధూరి చేతుల మీదుగా విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగింది. 9,10వ తరగతి విద్యార్థులకు 14పుస్తకాలు, ఏడవ తరగతి విద్యార్థులకు 7, ఏడవ, ఆరవ తరగతి విద్యార్థులకు ఆరు నోట్‌పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నాణ్యమైన విద్యతోపాటు ఏకరూప దుస్తులు, నాణ్యమైన భోజనం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే యూనిఫాంలు, ఉచిత టెక్ట్స్, నోట్‌బుక్స్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధలుగా అనుకోవద్దు,మీరు నా బిడ్డలే

**ఈ చిన్నారులకు అండగా**

**నిలుస్తా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్**



నెల్లికుదురు, జూలై 14, (ప్రభాతవార్త) మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న మానుకోట ఎమ్మెల్యే శంకర్ నాయక్,ఇతరుల బాగోగుల కోసం తల్లడిల్లే ఎమ్మెల్యే మరోసారి సారి తమ మంచి మనస్సును చాటుకున్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన అనాధలైన ఇద్దరు చిన్నారుల వద్దకు హుటాహుటిన చేరుకుని, చిన్నారులను ఎమ్మెల్యే తన దగ్గరకు తీసుకుంటున్న క్రమంలో ఎమ్మెల్యేపై చిన్నారులు పడి ఏడువటంతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు చిన్నారులకు తల్లితండ్రులు లేని దీనిస్థితి చూసి కండ్లలో వచ్చిన కన్నీళ్ళను చూస్తే అర్ధమౌతుంది ఎమ్మెల్యే మనస్సు ఎంత గొప్పదో. వివరాల్లోకి వెళితే మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వర్షిత్,వర్షిత అనే ఇద్దరు అనాథ చిన్నారులు గత 4ఏండ్ల క్రితం అమ్మవంట వండుతుండగా చీరకు నిప్పు అంటుకుని అకాల మృతి చెందగా,ఇటీవల తండ్రికూడ మృతి చెందటంతో అనాధలుగా మిగిలిన ఈ పిల్లల విషయం తెలుసుకున్న స్తానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గ్రామంలోని చిన్నారుల ఇంటికి చేరుకుని వారితో మాట్లాడుతూ మీకు అమ్మనాన లేరనే విషయాన్ని మీ మనస్సు లోనుండి తొలగించండని, మీ కష్టసుఖాల్లో అండగా నేనునుంటాని చిన్నారుల భరోసాతో కూడి ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ మాటలు ఎమ్మెల్యే నోటిగుండ అంటుండగానే తమకోసం ఒకరు ఉన్నారనే ధైర్యం చిన్నారుల కండ్లలో కొట్టొచ్చినట్లు కనపడింది,ఆపుకోలేని కన్నీళ్ళు చిన్నారుల కండ్లనుండి జాలువారడంతో, తట్టుకోలేని ఎమ్మెల్యే కండ్ల నుండి కన్నీళ్ళురావడం నుండి తేరుకున్న ఎమ్మెల్యే పిల్లలు చదివితనంతకాలం చదివిస్తానని,వారికి వివిద రకాల ఖర్చుల బరిస్తామని హామీ ఇచ్చి తక్షణ ఖర్చుల కోసం కొంత డబ్బును అందచేసి ఏ అవసరం వచ్చినా నేనున్నానని ఎమ్మెల్యే సెల్ నెంబర్ ఇచ్చి మానవత్వం చాటుకున్న నాయకుడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆ అనాధల హృదయాల్లో ఆశలు చిగురించాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకటరెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, యూత్ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, మండల ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్,గ్రామపార్టీ అధ్యక్షులు దొనికెన శ్రీనివాస్, ఎంపిటీసి ఆదూరి సుభాషిణి కళాధర్‌రాజు, మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,పొరెండ్ల గణేష్, మాదరి ప్రశాంత్, ఎర్ర సుభాష్,గొల్లపెల్లి యాదగిరి, మధార్, కుమార్, సంజీవ,గండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరమైన దత్తతలు తీసుకోవాలి

తొర్రూరు,జూలై 14,(ప్రభాతవార్త) అక్రమ దత్తతలు తీసుకోకుండా చట్టపరంగా దత్తతలు తీసుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ నాగవాణి తెలిపారు. శుక్రవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి స్త్రీలకు జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉందని ఆడపిల్లలను పుట్టకుండా అబార్షన్లు చేస్తూ చంపేస్తున్నారని అటువంటి వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అబార్షన్లు చేసుకోవడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ టీచర్లు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేయాలని వారిని కోరారు. పిల్లలు కావాలని అనుకునేవారు కారా వెబ్సైట్ ద్వారా దత్తత కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. అనంతరం పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లిలో ఆడశిశువును స్వాధీనం చేసుకొని శిశువు సంరక్షణకోసం వరంగల్ శిశు గృహానికి పంపించడం జరిగిందని తెలిపారు. అబార్షన్లు చేయకుండా పుట్టే పిల్లలను సబంధిత అధికారులకు అప్పగించాలని వారిని ప్రభుత్వ నిబధనల ప్రకారం దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. సంరక్షణ అధికారి నరేష్,డాక్టర్లు జ్యలిత, ప్రియాంక, బూబా,లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అధ్యక్షులు శైలజ,శ్రీదేవి,రజని,చైల్డ్‌లైన్ కౌన్సిలర్ అరుణ,ఆశవర్కర్లు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు,పాత పెన్షన్‌ను కొనసాగించాలి

నర్సింహులపేట, జూలై 14,(ప్రభాతవార్త)



సిపిఎస్‌ను రద్దు చేసి,పాత పెన్షన్‌ను విధానంనే కొనసాగించాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఏ పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం టిఎస్ సిపిఎస్‌ఈయూ కంట్రీబ్యూటర్ పెన్షన్‌కోసం చేపట్టిన బస్సు యాత్ర గోడపత్రికను మండల కేంద్రంలో ఆవిష్కరించి,అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ,ఎచ్ఎం శ్రీలత,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,సంఘం బాధ్యులు శేఖర్,శ్రీను,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 18న తుమ్మలచెరువు అభయాంజనేయస్వామికి అభిషేకం

అశ్వాపురం,జూలై14,(ప్రభాతవార్త) ఈ నెల18న (మంగళవారం)మండల ప్రధాన సాగునీటివనరైన తుమ్మలచెరువు కట్టపై వున్న శ్రీ అభయాంజనేయస్వామికి అభిషేకం జరపాలని మరియు 20న కట్టమైసమ్మకు మేకపోతుల మొక్కుతీర్చేందుకు మొండికుంట గ్రామస్తులు తీర్మానం చేశారు. శుక్రవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామపెద్దలు,అఖిలపక్ష నాయకుల సమావేశంలో పై విధంగా తీర్మానం చేశారు .గ్రామరైతులు ,రైతుకూలీలు, వ్యవసాయ కార్మికులు,యువత హాజరై తుమ్మలచెరువు వద్ద జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# కార్మికులకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండ : డాక్టర్ మురళినాయక్



నెల్లికుదురు, జూలై 14, (ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్మికుల కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి,న్యాయం చేస్తుందని మహబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మురళినాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,వేతనాలు పెంచాలని కోరుతూ 9రోజులుగా చేస్తున్న దీక్షకు ఆయన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డితో పాటు పలువురితో కలిసి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంను ఉద్దేశించి మాట్లాడుతూ....ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాదాకరం అన్నారు. కరోనా సమయంలో కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు అద్భుతమైన సేవలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టె దేవేందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు పులి వెంకన్న, నాయకులు గంగిడి ఎల్లారెడ్డి,పులి నర్సయ్య, మద్ది రాజేష్,బరిగెల సమ్మయ్య,గోగుల అశోక్, బాస్కర్ నాయక్, చెన్నబోయిన శ్రీనివాస్, వీరభద్ర, దేవేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఒలింపిక్స్‌కు పిఈటిగా ఎంపికైన రాజేందర్



ఇనుగుర్తి, జూలై 14,(ప్రభాతవార్త) ఆగష్టు 29నుండి సెప్టెంబర్ 2వరకు ఫ్రాన్సులో నిర్వహించే ప్యారా ఒలింపిక్స్‌కు షటిల్ బ్యాడ్మింటిన్ క్రీడకు టెక్నికల్ అఫిషియల్‌గా ఇనుగుర్తి జడ్పిఎస్ఎస్ పాఠశాల పిఈటి కొమ్ము రాజేందర్ ఎంపికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటిన్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రమేష్ కుమార్,కార్యదర్శి డా.రమేష్ రెడ్డిలు తెలిపారు.కాగ ఒలింపిక్స్‌కు పిఈటిగా ఎంపిక కావడం పట్ల పిఈటి రాజేందర్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు, జూలై 14, (ప్రభాతవార్త)



మండలంలోని రాజులకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యడమాల శ్రీపాల్‌రెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మహబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ పార్టీ శ్రేణులతో కలిసి పరామార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,కాచికల్ గ్రామపార్టీ అధ్యక్షులు ఇట్టె దేవేందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, మండల నాయకులు గంగిడి ఎల్లారెడ్డి,మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కొండ వెంకటనర్సయ్య, బొల్లంపల్లి వెంకన్న,తూల్ల వెంకన్న, యూత్ మండల అధ్యక్షులు గోగుల అశోక్,మద్ది రాజేష్, శ్రీనివాస్, వీరభద్ర,దేవేందర్, దేగల మల్లయ్య, రామూర్తితోపాటు పలువురు నాయకులు,గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్

నర్సింహులపేట, జూలై 14,(ప్రభాతవార్త) క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిషత్ ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కొమ్ములవంచ గ్రామానికిచెందిన సుమన్ హైద్రాబాద్‌లోని సాయి ఎక్సిలెన్సి అకాడమికి ఎంపిక కావడంతో బిఆర్ఎస్ నాయకులు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు తోట సురేష్, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, సర్పంచ్,ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు మేర్గు శంకర్,రవి కుమార్,సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు,సురేష్,సీతారాం నాయక్,ఎంపిటీసిలు అనీల్, మధు నాయకులు సత్తిరెడ్డి, వంశీ,లింగన్న, వెంకన్న, రామన్న, ఉదయ్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏపూరు గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**గూడూరు, జూలై 14, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు కొరకు పోటీ పడుతున్న గ్రామాల్లో ఒకటైన మండలంలోని ఏపూరు గ్రామాన్ని మహబూబాబాద్ డిఎల్‌పిఓ గంగాభవాని, ఎస్‌బిఎం కోఆర్డినేటర్ శ్రవణ్‌లు శుక్రవారం సందర్శించారు. జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు కొరకు సిద్ధం చేస్తున్నారు. ఆ గ్రామాలను తరచుగా అధికారులు సందర్శిస్తూ గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ, తడిపొడి చెత్త నిర్వహణ, డంపింగ్ యార్డుల నిర్వహణలను పటిష్టం చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచిస్తున్న క్రమంలో ఏపూరు గ్రామాన్ని కూడా సందర్శించిన అధికారులు గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు పలు సూచనలు చేసారు. కేంద్ర బృందం త్వరలో అవార్డు పొందేందుకు ఎంపిక చేసిన గ్రామాల్లో పర్యటించి స్వచ్ భారత్ పనులు



పరిశీలించనున్నారని తెలిపారు. కేంద్ర బృందం వచ్చే లోగా గ్రామాన్ని అన్ని రకాలుగా సిద్ధం చేసి ఉంచాలని, అవార్డు సొంతం చేసుకునే విధంగా కృషి చేయాలని డిఎల్‌పిఓ, ఎస్‌బిఎం కోఆర్డినేటర్ కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ మాట్లాడుతూ అధికారులు సూచించిన మేరకు అన్ని పనులు పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వ అవార్డు సొంతం చేసుకుంటామన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు?




**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

నేటి మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు ..? అన్న ప్రశ్న ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశ అయింది. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో వర్ష బావ పరిస్థితులు నిండని లక్నవరం చెరువు, రూ.1కోటి మరమ్మత్తులకు వెచ్చించిన ఇంకా మొదలుకాని పనులు అయోమయంలో మండల రైతాంగం, రైతాంగ సమస్యలపై మాట్లాడేది ఎవరని, పలు గ్రామాలలో చిన్న వర్షానికి బురదమయం అవుతున్న వీధులు వీధుల నిండా పెరిగిన పిచ్చి మొక్కలు వాటితో ప్రజలు వాధ్యులకు గురికావడం తదితర అంశాలపై గళం విప్పే నాయకుడు ఎవరని, ఎప్పుడు సమావేశాలు జరిగిన దాదాపు సగానికిపైగా శాఖల అధికారులు హాజరు కారు అలాంటి హాజరుకాని అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయి అని అడిగే నాధుడు ఎవరని ప్రజల ఎదురుచూస్తున్నారు. అధికారులే కాదు ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు కూడా ఒక్కోసారి సగం మంది కూడా హాజరుకారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పట్టించుకునేది ఎవరు, దీనికోసం శనివారం జరిగే మండల సర్వసభ్య సమావేశంలో వేచి చూడాల్సిందే మరి! ఇంకా అందని పెన్షన్లు అర్హులైన ఉండి కూడా ఆఫీసు చుట్టూ తిరుగుతున్న పేద ప్రజానీకం సమస్యలను పట్టించుకునేది ఎవరని, పలు గ్రామాల్లో సరిగా అందని మిషన్ భగీరథ నీరు సీజన్ మొదలైందని, వర్షాకాలం సీజల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తల విషయం హెల్త్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాలపై ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు సమస్యలను అధికారుల సమక్షంలో అడిగి పరిష్కారం చూపిస్తారన్న ఆశతో మండల ప్రజానీకం ఎదురుచూస్తున్నారు. నెలలు గడుస్తున్న ఖాతాల్లో పడని ఉపాధి హామీ పథకం కూలీ పైసలు గొల్ల కురుమలకు ఇంకా అందని గొర్ల పంపిణీ, నాణ్యత లేక గోతుల మయమవుతున్న సిసి రహదారులు పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రశ్నించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

శుక్రవారం తహసిల్దార్ సలీం ఆధ్వర్యంలో అడవి హక్కుల పత్రములు (ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారు పాసుపుస్తకములు) కన్నాయి గూడెం మండలంలోని రైతు వేదిక నందు ఫేస్ 1, 213 మంది లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా రైతు బంధు సమన్వయ అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, స్థానిక జడ్పీటీసీ నామకరం చందుగాంధీ హాజరయ్యారు. రైతు బంధు సమన్వయ సమితి పల్లా బుచ్చయ్య మాట్లాడుతూ.. గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రిని మరచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనాగం సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, స్థానిక ఎంపీడీఓ ఫనిచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.గణేష్, స్థానిక సర్పంచ్ ప్రభాకర్, గుర్రెవుల ఎంపీటీసీ అలెం నర్సక్క, తుడుందెబ్బ నాయకుడు పోడెం బాబు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ.అప్సర్‌పాషా, బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ సుబ్బుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వరూర్ సర్పంచ్ ధడంజే తుకారాం

**బేల, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే జోగురామన్నను ప్రశ్నిస్తున్న తీరు ఆదిలాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం ఆయన పడుతున్న తపన చేసి జనమే కాకుండా ప్రజా ప్రతినిధులు సైతం మేము నీవెంటే అంటూ చేయిలు కలుపుతున్నారు. బేల మండలంలో గడపగడపకు కాంగ్రెస్, పల్లెపల్లెకు కంది శ్రీనన్న కార్యక్రమంలో వరూర్ సర్పంచ్ భీఆర్ఎస్ ధడంజే తుకారాం కంది శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కంది శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**గూడూరు, జూలై 14, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామ శివారు హేముతండాకు చెందిన బానోతు వర్ధన్ ఈనెల 13న మృతి చెందగా శుక్రవారం అక్కడికి వెళ్లిన మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మర్రిమిట్ట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ నాయకుడు బెల్లం వీరభద్ర ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎల్లాపురం సర్పంచ్ బాలునాయక్, భాస్కర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్‌రావు, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, శోభన్‌రెడ్డి, కుమారస్వామి, మన్మోహన్‌రెడ్డి, యశ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**గంగారం, జూలై 14, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన బొల్లి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కోదండరామ సేవ కమిటి, గ్రామ ఉద్యోగమిత్రుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.19వేలు ఆర్థికసాయమందించారు. సాయమందించిన వారిలో ఆలయ కమిటి చైర్మన్ సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, దుర్గం వెంకన్న, సర్పంచ్ సుగుణలక్ష్మయ్యలు ఉన్నారు.

## పెద్దకర్మకు హాజరైన జడ్పీటీసీ చారులత రాథోడ్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



కొత్తపల్లి గ్రామం లింగాపూర్ మండలంలోని బానోత్ ఆత్మరావ్ తల్లి తేర్వి కార్యక్రమానికి ఉట్నూర్ జడ్పీటీసీ చారులత రాథోడ్ హాజరయ్యారు. వారి ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్దాంజలి ఘటించారు. వారితో పాటు జాదవ్ చంద్రకాంత్, పవార్ రవీందర్, ఆడే రవీందర్, బంకట్లాల్ చావన్, సంతోష్ ఉన్నారు.

# అటవీ అధికారులను అడ్డుకున్న పోడురైతులు

## హక్కుపత్రాలు ఇవ్వకముందే ప్లాంటేషన్‌కు యత్నం



గూడూరు, జూలై 14, ప్రభాతవార్త

హక్కు పత్రాలు మంజూరై ఇంకా రైతుల చేతికి అవి అందకముందే వారు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో ప్లాంటేషన్ చేసేందుకు ప్రయత్నించిన అటవీ అధికారులను అడ్డుకున్న సంఘటన మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. బొల్లెపెల్లి శివారులోని రాజనపల్లి రహదారి సమీపంలో గత కొన్నేళ్లుగా గ్రామ గిరిజన, గిరిజనేతర నిరుపేద రైతులు పోడు భూములను సాగు చేసుకుంటున్నారు. ఈ భూములకు సంబంధించి ప్రతి సంవత్సరం సాగుబాటు సమయంలో అటవీ అధికారులకు, రైతులకు మధ్య ఏదో ఒక గొడవ లేకుండా ఉండేది కాదు. తమకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీ అధికారుల వేధింపుల నుండి బయటపడేయాలని అనేక మార్లు నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తులు చేస్తూ వస్తునే ఉన్నారు. అయితే ప్రభుత్వం అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని నిశ్చయించిన తర్వాత చేపట్టిన జాయింట్ సర్వే వ్యవహారం కూడా వివాదమైంది. ఈ వ్యవహారం రాష్ట్ర స్థాయిలో సంచలనం రేపగా ఒకదశలో అటవీ అధికారులు సర్వేను బహిష్కరించేందుకు కూడా సిద్దమయ్యారు. ఆ తర్వాత పలువురి చొరవతో ఈ వివాదం సద్దుమణగగా హక్కుపత్రాల కొరకు క్లెయిలు సమర్పించిన 124 మందిలో 64 మందికి ప్రభుత్వం హక్కు పత్రాల జారీకి ఆమోదించింది. ఇటీవల హక్కు పత్రాల పంపిణీ ప్రక్రియ కూడా ప్రారంభించగా ఇందులో 19 మందికి మాత్రమే హక్కు పత్రాలు చేతికందినట్లు రైతులు చెపుతున్నారు. మిగిలిన రైతులు ఒక వైపు హక్కు పత్రాల కొరకు ఎదురు చూస్తుండగానే శుక్రవారం ఆ పోడు భూముల్లో ఉన్నఫలంగా మొక్కలు నాటేందుకు అటవీ అధికారులు మొక్కలతో సహా రావడంతో విశయం తెలుసుకున్న రైతులు వారిని అడ్డుకున్నారు. హక్కు పత్రాలు పూర్తి స్థాయిలో పంపిణీ జరగకముందే తాము సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో ఎలా మొక్కలు నాటుతారని ప్రశ్నించారు. అందరికీ హక్కు పత్రాలు అందే వరకు మొక్కలు నాటనీయమని అక్కడికొచ్చిన సెక్షన్ అధికారులు, బీట్ అధికారులను నిలదీసారు. కాగా తామేమీ చేయలేమని అధికారులతో మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పిన అటవీ అధికారులు తాము తెచ్చిన మొక్కలను తాత్కాలికంగా గ్రామపంచాయతి నర్సరీలో భద్రపరచి వెళ్లిపోయారు. ఏ భూమికి హక్కుపత్రం జారీ అయిందో తెలియకుండానే ఎవరి భూమిలో మొక్కలు నాటాలని అటవీ అధికారులు ప్రయత్నిస్తున్నారో తమకు అర్థం కావడం లేదని, అధికారులు సంయమనం పాటించి హక్కు పత్రాలు తమ చేతికందే వరకు ఓపిక పట్టాలని రైతులు కోరుతున్నారు.

# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి



భూపాలపల్లి, జూలై14, ప్రభాతవార్త

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులకు 3 గంటల కరెంట్ సరిపోద్దని అనటం సిగ్గుచేటని, కాంగ్రెస్ హయాంలో 2004 నుండి 2009 వరకు రైతులకు 7 గంటలు విడతల వారిగా కరెంట్ ఇచ్చేవారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు నాణ్యత కలిగిన కరెంట్‌ను రైతులకు అందిస్తుండగా రేవంత్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని ఆరోపించారు. బేషరతుగా రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కంట్రోల్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడని, ఆయన పంపించిన కట్టప్ప రేవంత్‌రెడ్డి అని అన్నారు. ఆయన భాషా అధ్వాన్నంగా ఉందని, కేసిఆర్ సింగిల్‌గా 109 సీట్లు ఒకే సారి ప్రకటించారు. నీకు ఒకే సారి ప్రకటించే సత్తా ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ ఇవ్వటానికి ఇబ్బందులు పడుతుండగా తెలంగాణలో మాత్రం 4 వేలు ఇస్తామని ప్రగల్భాలు పలకటం ఎంత వరకు సమంజసమని అన్నారు. బొత్స సత్యనారాయణ మీ రాష్ట్రం గురించి మీరు చూసుకోండని, కేంద్రం సహకారంతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఇంకా పూర్తి చేయలేదని, అదే మేము కాళేశ్వరం ప్రాజెక్టును 3 ఏళ్లలో పూర్తి చేసామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, ఎంపిపి మందల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్‌లు బద్ది సమ్మయ్య, రవికుమార్, నూనే రాజు, నాయకులు రాజు పాల్గొన్నారు.

# పుష్పుల్ రైలును యాదవిధంగా కొనసాగించాలి

## వరంగల్ వాసులకు పుష్ పుల్ ను అందుబాటులోకి తేవాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూలై14 ప్రభాతవార్త:

వరంగల్ నుండి సికింద్రాబాద్ కు పుష్పుల్ రైలును గతంలో మాదిరిగా కొనసాగించాలని దక్షిణ మధ్య డివిజనల్ రైల్వే మేనేజర్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రయాణికుల కొరకు ఏర్పాటు చేసిన పుష్పుల్ రైలును పునరుద్ధరించాలని అందుకు తమ వరకు సహాయం రైల్వే శాఖకు అందిస్తామని అన్నారు. కరోనా సమయంలో వరంగల్ నుండి పుష్పుల్ రైలును నిలివేయడం నగర ప్రజలకు అలాగే ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు అందుబాటులో లేని రైలు కారణంగా తీవ్ర ఇబ్బంది ఎదుర్కోంటున్నారని డిఆర్ఎమ్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు. డిఆర్ఎమ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పుష్పుల్ రైలు ను



వరంగల్ వరకు పునరుద్దరిస్తానని హామీ ఇచ్చారాని, అలాగే ఆటో డ్రైవర్స్ కోసం ఏర్పాటు చేసిన పార్కింగ‌న స్థల విషయంపై స్పందించి వారికి ఆరు నెలలకు ఉన్న అడ్డా కిరాయి మూడు నెలలకు ఒకసారి కట్టుకునే సౌలభ్యం కల్పిస్తామని తెలిపినట్లు చేప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, నాయకులు బైరి మురళీకృష్ణ, గుర్రాల సత్యనారాయణ, ఆడెపు వెంకటేష్, ఎనుముల అరుణ్, ఆకుతోట కిరణ్, బైరి శ్యాంసుందర్, కుసుమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ములుగు నూతన కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి

## కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య బదిలీ

ములుగు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ములుగు జిల్లా కలెక్టర్‌గా ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన కృష్ణ ఆదిత్య తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడిగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇన్ని రోజులు ములుగు అడిషనల్ కలెక్టర్ (పంచాయతీ రాజ్) ఇలా త్రిపాఠిని ములుగు జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# స్వామివారిని దర్శించుకున్న మహబూబాబాద్ డిఎస్పి

కురవి, జూలై14, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయాన్ని శుక్రవారం మహబూబాబాద్ డిఎస్పి తీర్థాల సత్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ స్వాగతించి స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం డిఎస్పిని సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెనుగొండ రమేష్, శివుడు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, తేజశర్మ, పుణ్యమూర్తి, విజయ్, అభిలాష్, ఆలయ సూపరింటెండెంట్ రవి, సిబ్బంది మహేష్, తిలక్, సమ్మయ్య, వీరన్న, జగన్ పాల్గొన్నారు.



# కష్టాల్లో కళాకారుడు

## కాళ్లు పని చేయక కదలలేని స్థితి.. ఆదుకోవాలంటూ వేడుకోలు





గూడూరు, జూలై 14, ప్రభాతవార్త

గొంగడి భుజాన వేసి, గజ్జె కట్టి, పాట పాడుతూ చిందులేసిన ఆ కళాకారుడి కాళ్లు చతికలపడిపోయాయి. వాకర్ సాయంతోనో లేదా ఇద్దరు పట్టుకుంటేనో కాని ముందుకు కదలని దీన స్థితి అతనిది. అడుగు ముందుకు పడని పరిస్థితిలో బయటకు వెళ్లలేక, ఇటు కళా ప్రదర్శనలు ఇవ్వలేక, వేరే ఉపాధి పనులు చేసుకోలేక ఇంటికే పరిమితమైపోయి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న ఓ జానపద కళాకారుడి వ్యథ ఇది. ఎప్పటి లాగా కాళ్లు పని చేసేందుకు అవసరమైన వైద్య చికిత్స చేయించుకోవడానికి, మందులు వాడడానికి తన వద్ద అంత స్థోమత లేక ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో దీనంగా రోజులు గడుపుతున్నాడు. సుమారు ముప్పయ్యేళ్లపాటు తన పాటలు, నృత్యాలు, రచనలతో కళారంగానికి సేవలందించిన నల్లతీగల శ్రీనివాస్ అనే జానపద కళాకారుడి పరిస్థితి ఇది. గూడూరుకు చెందిన శ్రీనివాస్ అప్పట్లో సామాజిక చైతన్యం కొరకు నిర్వహించిన ప్రభుత్వ కళాజాతల్లో పాల్గొనే కళాబృందాల్లో ఒకడిగా చేరి క్రమంగా తన ప్రతిభను ప్రదర్శిస్తూ వచ్చాడు. జానపద కళాకారుడిగా పేరు తెచ్చుకున్నాడు. పాటల రచయితగా కూడా తన ప్రస్థానం ప్రారంభించి కొన్ని ఆల్బంలకు పాటలందించాడు. తెలంగాణాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తన కళా ప్రదర్శనలు ఇచ్చి మన్ననలు పొందాడు. కాగా అర్థాంతరంగా అనారోగ్యానికి గురైన శ్రీనివాస్ క్రమంగా తన వ్యాపకానికి దూరమవుతూ వస్తున్నాడు. రెండు కాళ్లు సరిగా పని చేయని పరిస్థితిలో బయటకు వెళ్లి ప్రదర్శనలు ఇవ్వలేని పరిస్థితికి చేరుకున్నాడు. నడవలేకుండా తయారైన శ్రీనివాస్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో తన ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోలేకపోయాడు. బ్రతుకుదెరువు కోసం నర్సంపేటకు మకాం మార్చి భార్యా పిల్లలతో అక్కడే ఉంటున్నాడు. భార్య కూలి పనులకు వెళ్లి సంపాదించే దానితోనే రోజులు గడుపుతున్న తనకు ఖరీదైన వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో కళాకారుడిగా తన వంతు పాత్రను పోషించిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆర్థికసాయం చేయాలని అభ్యర్థిస్తున్నాడు. స్వచ్ఛంద సంస్థలు, కళా సంస్థలు, దాతలు, తెలంగాణ ఉద్యమ కవి, గాయకులు తనకు చేయూతనివ్వాలని వేడుకుంటున్నాడు. (శ్రీనివాస్‌ను సంప్రదించ వలసిన నం. 8328470955). కళాకారుడిగా తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తన సేవలందించి ఇప్పుడు లేవలేని స్థితిలో, వైద్యం చేయించుకోలేని దైన్య స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.